దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 112 | ది. 2-8-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 112 | Date : 2-8-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |



స్వదేశాగమన శుభాకాంక్షలు







జపాన్‌లోని నగోయ యూనివర్సిటీలో విసిటింగ్ ప్రొఫెసర్ గా
సేవలందించి స్వదేశానికి తిరిగి వస్తున్న మా అల్లుడు గారు
ప్రొఫెసర్ డా॥ దేవనబోయిన వెంకటరత్నం గారికి
M.Tech,Ph.D( ECE), FIE, FIETE LM ISTE, SM IEEESM, URSI, Senior Member, INAE, Associate Member, IGNSSProfessor and Head-Research, Dept. of Electronics and Communication Engg.(ECE)Head, Centre for Atmospheric Sciences (DST- FIST Sponsored Department) KL UNIVERSITY
స్వాగతం.. సుస్వాగతం...

మామగారు : గోళ్ళ వీర్రాజు
అత్తగారు : లక్ష్మీ తులసి
బావమరిది : గోళ్ళ రమేష్ కృష్ణ
చెల్లెలు : శ్రీవిద్య
మేనల్లుడు : గోళ్ళ శ్రీవాత్సవ్ కృష్ణ,గోళ్ళ గణిత్ కృష్ణ
మేనకోడలు : గోళ్ళ వీక్షణ,

రమేష్ కృష్ణ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్

# పేదల గడపకు సంక్షేమం

- ఇంటి పెద్ద కొడుకులా చంద్రబాబు నాయుడు
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో అవ్వాతాతల జీవితాల్లో భరోసా



**నందిగామ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పేదల సంక్షేమమే ధ్యేయంగా, అవ్వాతాతలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక 11వ వార్డులో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లబ్ధిదారులకు ఫించను అందజేశారు. టీటీడీ కల్యాణ మండపం సమీపంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల పెన్షన్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అవ్వాతాతలతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకు న్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంధకారంగా ఉన్న సమయంలోనూ పేదల కష్టాలను అర్థం చేసుకుని, ఇంటి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అవ్వాతాతలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి నెలా మొదటి తేదీనే పెన్షన్ అందిస్తూ పేదల కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపుతున్నారని తెలిపారు. ఒకటో తేదీ సెలవు రోజైతే అంతకుముందు రోజే పెన్షన్ అందించడం కూటమి ప్రభుత్వ చిత్తశు ద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం మాటల్లో కాకుండా చేతల్లో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రతి అవ్వాతాత గడపకు భరోసాను చేర్చే ప్రభుత్వమని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఇంచార్జ్ ఎంపీడీవోలు



**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఇన్చార్జ్ ఎంపీడీవోలు శివకుమార్ రామ్మోహన్ లు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వృద్ధాప్య పింఛన్ సొమ్మును ఒక అవ్వకు సంయుక్తంగా అందించారు.

## కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలియ కుల బాంధవులు



**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పద్మశాలి వీధిలో శ్రీ బద్రావతి సమేత భావనఋషి స్వామి వారి ఆలయ సమీపాన ఉన్న కొట్టుడు బోరు సుదీర్ఘ కాలంగా పనిచేయకపోవడంతో మాజీ వార్డ్ మెంబర్ లకుశీ పవన్ వార్తా ప్రభ పత్రిక ముఖంగా స్పందించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఈవో హరికృష్ణ కుమార్ యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేయించడంతో పద్మశాలీయ కుల బంధువులైన మాజీ వార్డ్ మెంబర్ లకుశీ పవన్, డాక్టర్ చిన్నబాబులు గ్రామపంచాయితీ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పెడన పట్టణం 7వ వార్డులో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.వెయ్యి పింఛన్ అందించడానికి ఐదేళ్ల సమయం తీసుకుందని అన్నారు. రూ.4 వేలు పింఛన్ అందుకు ంటున్న అవ్వా--తాతల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని దివ్యాంగుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. పేదలు మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి బడుగు--బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షే మ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పార్టీ కార్యకర్తలు అధికారులు వార్డు ప్రజలు లబ్ధిదారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో భక్తకోటి రద్దీ...



**గుడ్లవల్లేరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షే త్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివా రిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనం బారులు తీరటంతో ఆలయ ప్రాంగణమంతా రద్దీగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబ డులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటి పాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహ కులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామి వారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం.. పేదలకు ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం రైతు బజారు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో తెలిపారు. పెడన రైతు బజార్‌లో స్టీమ్ రైస్, సూపర్ ఫైన్ రైస్‌ను కిలో రూ.52కు రా రైస్ సన్నబియ్యం అమ్మకాల కౌంటర్ ను ఆయన ప్రారంభించారు. కిలో రూ.50కు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిల్లర్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. తుఫాన్ల వల్ల నష్టపోయిన రైతులకు ఎన్యుమరేషన్ నిర్వహించి పంట నష్టపరిహారం అందించామని, రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేస్తున్నామని వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం రైతు బజార్లను టీడీపీ హయాంలోనే ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ రైతులు మరియు వినియోగదారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ ఇంచార్జ్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యుమ్ (హన్ను ) జడ్పీటీసీ అర్జా నగేష్ శలపాటి ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంపాపురంలో '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం అంపాపురంలో శుక్రవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అవ్వాతాతలు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో 40,608 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.17.39 కోట్ల పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. గ్రామంలో జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పనులు, విద్యుత్ మెరుగుదల పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామంలో ఆరోగ్య పరీక్షలు తక్కువ మందికే నిర్వహించడంపై అధికారులను ప్రశ్నించి, ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోవిడ్, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా వైద్యాధికారి కె.అనిత



**కాకినాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** జిల్లాలో సీజనల్ వ్యాధులు, కోవిడ్ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా వైద్యాధికారి కె. అనిత పిలుపునిచ్చారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం ఒక్క కోవిడ్ కేసు మాత్రమే నమోదైందని, మిగిలిన ప్రాంతాల్లో ఎలాంటి కేసులు లేకపోవడం శు భపరిణామమని ఆమె తెలిపారు. గతంలో కోవిడ్ సెకండ్ వేవ్ సమయంలో పాటించిన విధంగానే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భౌతిక దూరం పాటించడం, విధిగా మాస్కులు ధరించడం, కరచాలనం (షేక్ హ్యాండ్స్) ఇవ్వకపోవడం, శానిటైజర్లను క్రమం తప్పకుండా వాడాలి. దగ్గు, జలుబు, జ్వరం వంటి కోవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి. బయట లభించే నాణ్యత లేని పరీక్షలను పరిగణలోకి తీసుకోవద్దు అని తెలిపారు. వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, నీటిని 100 డిగ్రీల సెల్సియ-స్ ఉష్ణోగ్రత వద్ద బాగా మరిగించి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. ఆహార పదార్థాలు తినే ముందు, మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచిన ఆహారాన్ని తినకూడదు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి చుట్టూ కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత పాత్రలలో నీరు నిల్వ ఉండకుండా చూసి తొలగించాలి. ఫ్రైడే – డ్రై డే: ప్రతి శుక్రవారాన్ని ఫ్రైడే – డ్రై డే గా పాటించి, ఇళ్లలోని నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలి. వ్యాధుల కట్టడికి ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది. ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా తగిన జాగ్రత్తలు పాటించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవాలని వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

# తిరువూరు సచివాలయం-1ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ కే. మనోజ్



**తిరువూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని సచివాలయం-1ను మున్సిపల్ కమిషనర్ కే. మనోజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది కార్యాలయ వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి రికార్డును నిబంధనల ప్రకారం తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని సూచించారు. అలాగే, సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినా, ప్రజలకు అందుబాటులో లేకపోయినా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించకపోయినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కే. మనోజ్ హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. బాధ్యతగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు

# యల్.బి.ఆర్.సి.ఈ లో ఆన్‌లైన్ అలుమ్ని మీట్--2026



**మైలవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎల్‌బీఆర్‌సీఈ) అలుమ్ని అసోసియేషన్ (AALBRCE) ఆధ్వర్యంలో ఎల్‌బీఆర్‌సీఈ ఆన్‌లైన్ అలుమ్ని మీట్-- 2026 శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రపంచం లోని వివిధ దేశాల నుంచి 120 మంది అలుమ్నీ సభ్యులు (పూర్వ విద్యార్థులు) పాల్గొని తమ మాతృసంస్థతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నా రు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి , చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి , ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి పాల్గొని అలుమ్నీలను ఉద్దేశించి ప్రసంగించా రు. కళాశాల అభివృద్ధిలో అలుమ్నీల పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొంటూ, భవిష్యత్తు లో విద్యార్థులకు మార్గదర్శకత్వం, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు, పరిశ్రమ-- విద్యాసంస్థల అనుసంధానంలో మరింత సహకరించాలని కోరారు. అలుమ్నీలు తమ విద్యా జీవితం నుంచి వృత్తి జీవితానికి చేరుకున్న ప్రయాణాన్ని, విజయానుభవాలను పంచుకొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అలాగే కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా LBRCE Alumni Web Portal మరియు అలుమ్ని అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలపై సమగ్ర వివరాలను అలుమ్నీ కోఆర్డినేటర్ టి.అనిల్ రాజు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అలుమ్నీలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అలుమ్నీలతో పరస్పర చర్చలు, సూచనలు, భవిష్యత్ కార్యాచరణపై అభిప్రాయాల మార్పిడి జరిగింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన యాజమాన్యం, అధ్యాపకులు, విభాగాల అలుమ్నీ కోఆర్డినేటర్లు, విద్యార్థి వాలంటీర్లు మరియు సాంకేతిక బృందానికి అలుమ్నీ కోఆర్డినేటర్ కృతజ్ఞతలు తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎల్‌బీఆర్‌సీఈ అలుమ్నీ (పూర్వ విద్యార్థులు)లను ఒకే కుటుంబంగా ఏకం చేయడం" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఆన్‌లైన్ అలుమ్ని మీట్ విజయవంతంగా ముగిసింది.

# ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు



**మచిలీపట్నం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక పరివర్తన కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ (పర్యావరణ్) స్వచ్ఛ భారత్ అంశాలపై నేడు మచిలీపట్నంలోని ముస్తాఖాన్‌పేట ఎస్.టి. కాలనీ, దేవునితోట ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం మొక్కలు నాటడం, నీటి సంరక్షణ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ప్రకృతి వనరుల పరిరక్షణతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాలు పరిశుభ్రమైన భారత నిర్మాణంలో ప్రతి పౌరుని బాధ్యత గురించి అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత రెండూ సమాజ శ్రేయ-స్సుకు అవిభాజ్య భాగాలని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి శ్రీనివాసరావు దూళిపాల రాము జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం వెన్న ఫణి మతి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మచిలీపట్నంలోని అన్ని మురికివాడల్లో పర్యావం-ణ పరిరక్షణ, పరిశుభ్రత మరియు సామాజిక బాధ్యతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలను దశలవారీగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ జిల్లా ప్రభారి పి.వి.ఎస్. నాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు పాల్గొన్న కార్యకర్తలకు స్థానిక ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడంతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ మరియు స్వచ్ఛ భారత్ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## బాపులపాడులో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్ గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వారి చేతుల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదాలే తమ బలమని, ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరవేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఈనెల 1నుండి 7తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాలు లో శనివారం నుంచి ప్రారంభించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలకు ఈ అంశం పై శాఖ అధికారులు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. తల్లి పాలు ప్రాధాన్యత బిడ్డ కి కలిగే ప్రయోజనాలు మంచి పోషక ఆహారం తీసుకోవడం వలన తల్లి కి పాలు ఎక్కువ ఉత్పత్తి అవుతాయి అని తొలిరోజు గొడుగుపేట కారాగ్రహారం రోడ్డు సెంటర్ లో జరిగిన కార్యక్రమం లో సీడీపీఓ గ్లోరీ అన్నారు. తల్లీ బిడ్డ కు పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డలు ఆరోగ్యం గా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ లు జీ మాలతీ దేవి ఏ లక్ష్మీ అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలు బాలింతలు మహిళలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## తిరువూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ



**తిరువూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ. కుమార్ తిరువూరు పట్టణంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎ. కుమార్ మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్స్ సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. లబ్ధిదారుల సమ స్యలను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వ సంక్షేమ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు తహసీల్దార్, సచివాలయ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఐ ప్లీనరీ సమావేశాల గోడ పత్రికను ఆవిష్కరించిన విద్యాసంస్థల అధినేతలు



**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ ప్లీనరీ సమావేశాల గోడపత్రికను నరేడ్ల నర్సిరెడ్డి( వికాస్), మేడ మోహన రావు (శ్రీ సిద్ధార్థ ), పూర్ణచంద్ర రెడ్డి( శ్రీశ్రీ ) విద్యా సంస్థల అధినేతలు ఆవిష్కరించారు. 7 8 తేదీలలో సమావేశాలు ప్రారంభ సందర్భంగా భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్లీనరీ సమావేశాలలో చర్చించి విద్యార్థుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాము శ్రీను వర్మ థావన్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశంతో పెన్షన్ల పంపిణీ



**గన్నవరం, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీలో భాగంగా ఈ రోజున మన గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు తేలప్రోలు సచివాలయం-2 పరిధిలోని 275 నెంబర్ బూత్ లో వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాల్గొన్న మండల మాజీ అధ్యక్షుడు మరియు తేలప్రోలు సహకార సంఘ చైర్ పర్సన్ డా.ఆరుమళ్ల వెంకట కృష్ణా రెడ్డి, కుమార్,తుంగల పౌలురాజు, కోటిరెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


## భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నా: సీఎం చంద్రబాబు

**భోగాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్రలో కొత్త చరిత్రకు నాంది పలికిందని సీఎం చంద్రబాబు అన్నారు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నామని తెలిపారు. " ఉత్తరాంధ్రకు గూగుల్, స్టీల్ కంపెనీతోపాటు చాలా సంస్థలు వచ్చాయి. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాట నిలబెట్టుకుంటున్నాం. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయి. ఎర్రబస్సు రాదన్నారు, ఎయిర్‌బస్సు వచ్చింది. అవహేళన చేసినవాళ్లు అడ్రస్ లేకుండా పోయారు. అద్భుత విమానాశ్రయం ఏర్పాటు చేసుకున్నాం. అల్లూరి పేరు తలచుకుంటేనే గుండె ఉప్పొంగుతుంది. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్‌పోర్టు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టు నిర్మించారు. తొలి అడుగు వేసిన అశోక్‌గజపతిరాజు ఇక్కడివారే. నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ కూడా ఇక్కడివారే". అని సీఎం చంద్రబాబు అన్నారు.


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 112 | ది. 2-8-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 112 | Date : 2-8-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ

- భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ
- ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం
- మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం
- అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది
- మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం
- 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం
- భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ









**భోగాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి..** ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార--గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం.. సరికొత్త చరిత్రకు నాంది పలికాం: సీఎం చంద్రబాబు



**భోగాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం.. మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా: డిప్యూటీ సీఎం పవన్



**భోగాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా వేగంగా నడిపిస్తున్నారని పవన్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎదుర్కొన్న విమర్శలను పవన్ గుర్తుచేసుకున్నారు. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రధానిని కొందరు విమర్శిస్తున్నప్పుడు తాను చాలా బాధపడ్డానని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, వెనక్కి లాగే ప్రయత్నాలు జరిగినా మోదీ ఎక్కడా భయపడలేదని ప్రశంసించారు. మోదీ లాంటి ప్రధాని దేశానికి లభించడం అందరి అదృష్టమని, తనను దూషించిన వారిని కూడా క్షమించే గొప్ప గుణం ఆయనదని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.


**మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

EA. 452 / 2025 EP.15/2017 OS.22/2015

Between :

సురముపల్లి మురళీకృష్ణ ----------D.H.R

And

వంకాయలపాటి పుల్లారావు (డెడ్) అండ్ వగైరాలు ----------JDR'S

To.

JDR.2 వంకాయలపాటి జగదీష్ S/o పుల్లారావు, బొడ్డురాయి బజారు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా

JDR.3 వంకాయలపాటి వెంకట్రావమ్మ W/o పుల్లారావు, బొడ్డురాయి బజారు, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా

JDR.4 కొటారు సామ్రాజ్యలక్ష్మి W/o సత్యనారాయణ, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా

JDR.5 కొటారు రాజేష్ S/o రామస్వామి, విజయవాడ టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా

JDR.6 కొటారు హర్షనారాయణ S/o రాజేష్ విజయవాడ టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా

పై నెంబరులో పేర్కొన్న JDR'S 2, 3, 4, 5, 6, హాజరు నిమిత్తం ది.7-8-2026 శ్రీ కోర్టు వారు హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదిన పైన తెలిపిన JDR'S 2, 3, 4, 5, 6, అందు స్వయంగా కాని లాయరు గారి ద్వారా గాని పైకోర్టులో ఉదయం 10.30గం॥లకు హాజరు అయి తమ ఆక్షేపనలు తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులతో)**

**వాయిదా : 7-8-2026**

**ఎం.రాజశేఖర్, డి.అర్జున్**

**న్యాయవాదులు, నందిగామ, సెల్ : 9296852669**



**ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు పోయినవి**

ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, ఆటపాక గ్రామం, జాన్‌పేట, డోర్ నెం. 1/99 నివాసి నేలపాటి యాకోబు గారి భార్య నేలపాటి సువార్త (ఆధార్ నెం. 2226 2753 5529) గారికి చెందిన 115 చదరపు గజాల ఇంటి రిజిస్ట్రేషన్ అసలు దస్తావేజులు 01-07-2026 తేదీన ఏలూరు నుండి కైకలూరుకు ఆటోలో ప్రయాణిస్తుండగా "శ్రీపర్రు -- కైకలూరు" మధ్య మార్గంలో పడిపోయినవి

**ఆస్తి వివరాలు :** సర్వే నెం.: 153/1A, ఆర్.ఎస్. నెం.: 153/1A, అసెస్‌మెంట్ నెం.: 1257, డాక్యుమెంట్ నెం.: 5317/2023 పై అసలు ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల దయచేసి వెంటనే క్రింది మొబైల్ నంబర్‌కు సమాచారం అందించగలరు.

**ఇట్లు :**

**నేలపాటి సువార్త**

**డోర్ నెం. 1/99, జాన్‌పేట,**

**ఆటపాక గ్రామం, కైకలూరు మండలం,**

**ఏలూరు జిల్లా. సెల్ : 81212 60106**


# ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి స్పందించాలి

- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం వైపు అడుగులు వేయాలి
- పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి, ఐఆర్‌ను ప్రకటించాలి
- పెండింగ్ డీఏలను తక్షణమే మంజూరు చేయాలి
- ఏపీ జేఏసీ నేతలు ఎ.విద్యాసాగర్, కె.ఎస్.ఎస్.ప్రసాద్







**విజయవాడ, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే చొరవ చూపాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్. ప్రసాద్ కోరారు. శనివారం విజయవాడలోని ఏపీ ఎన్జీవో హోంలో ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన ఏపీ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నేతలు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. వేతన సవరణ జరిగి ఇప్పటికే ఎనిమిదేళ్లు దాటిపోయిందని.. గత ప్రభుత్వం నియమించిన పీఆర్‌సీ కమిషన్ రాజీనామా చేసి రెండేళ్లకు పైగా గడిచినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కమిషన్‌ను నియమించకపోవడం ఉద్యోగులను తీవ్రనిరాశకు గురిచేస్తోందన్నారు. తక్షణమే పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి ఐఆర్ ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ఏడాది కాలంగా ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసరాల ధరలు అనూహ్యంగా పెరిగిపోయాయన్నారు. ఆర్థిక కష్టాల నుంచి ఉద్యోగులకు ఉపశమనం కలిగించేది డీఏ, హెచ్‌ఆర్‌ఏలు మాత్రమేనన్నారు. ఇప్పటివరకు అయిదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని.. ఈ పరిస్థితుల్లో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను తీవ్ర నిర్లక్ష్యం చేసిందని.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బకాయిలు చెల్లింపులో కొంత ఊరట లభించడం, ఒకటో తేదీన వేతనాలు చెల్లించడం వంటివి సానుకూలంగా ఉన్నప్పటికీ ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక ఫలాలు అందకపోవడంతో ఉద్యోగ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. ఏపీ జెఏసి ప్రభుత్వానికి 26 జూలై 2027 లోపు స్పందించాలని లేనిపక్షంలో 26 జూలై 2027న ఏపీ జేఏసీ సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేయడం జరిగినదని.. 01 జూలై 2026 నుండి 10 జూలై 2026 రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరికీ వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాలు మండల స్థాయి వరకు జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, 22న మంత్రుల సమావేశం ఏర్పాటు చేసిందని, మంత్రుల కమిటీ చాలా సానుకూలమైన వాతావరణంలో చర్చలు సాగించారని, ఆగస్టు ఒకటవ తేది తర్వాత ముఖ్యమంత్రి గారి తో చర్చించి మరియొక సమావేశంలో సానుకూల నిర్ణయాలు ప్రకటిస్తామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సాధ్యమైనంత త్వరగా ఉద్యోగ సంఘాల నేతలతో స్వయంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి డిమాండ్ల పరిష్కారానికి రూట్‌మ్యాప్ ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు విద్యాసాగర్ అన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితమే వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించి, పీఆర్సీ కమిటీని నియమించడంతో పాటు ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) కూడా ప్రకటించిందన్నారు. ప్రస్తుతం అక్కడ పీఆర్సీ ప్రక్రియ తుది దశకు చేరుకుని, త్వరలోనే కొత్త వేతన సవరణను అమలు చేసే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ 12వ పీఆర్సీ కమిషన్ నియామకం, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటన వంటి కీలక అంశాల్లో ఎలాంటి కదలిక లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ, అసంతృప్తికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పలుమార్లు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి అత్యంత బాధ్యతాయుతంగా తీసుకెళ్లి, ఉద్యోగుల ఆందోళనలు, ఆకాంక్షలను వివరించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని అన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో వేతన సవరణ ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇకపై జాప్యం చేయకుండా పీఆర్సీ కమిషన్‌ను నియమించి, మధ్యంతర భృతి ప్రకటించడం ద్వారా ఉద్యోగులకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన దరిమిలా మంత్రివర్గ బృందం ఉద్యోగసంఘాల నేతలతో సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందని.. ఉద్యోగుల డిమాండ్లపై సమావేశంలో సానుకూల స్పందన వచ్చిందని, త్వరలో ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రుల బృందం హామీ ఇచ్చిందన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల జేఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం ముందుంచి పరిష్కారం వైపు అడుగులు వేసేలా కృషిచేస్తామన్నారు. ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ ప్రభావం నుంచి ఉద్యోగులను రక్షించేందుకు రాజ్యాంగబద్ధంగా అమలులో ఉన్న కాంపెన్సేటరీ మెకానిజంలో భాగంగానే ప్రతి ఆరు నెలలకు ఒకసారి డీఏను ప్రకటించే విధానం ఉందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గిపోకుండా, జీవన వ్యయ సూచీలో నమోదయ్యే పెరుగుదలకు అనుగుణంగా డీఏలను పెంచే వ్యవస్థ ఎన్నో దశాబ్దాలుగా అమలులో ఉందన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకుంటే మరోసారి రాష్ట్ర విస్తృత స్థాయి జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సమావేశంలో డి.వి.రమణ ( ఎ.పీ.ఎన్జీజివోస్), డి.వెంకటేశ్వర్లు (పెన్షనర్స్), ఎల్.సాయి శ్రీనివాస్ (ఎస్టీయూ), జి.హృదయ రాజు (ఏపీటీఎఫ్), ఎ.సాంబశివరావు (పబ్లిక్ సెక్టార్), సి.హెచ్. మంజుల (ఏపీటీఎఫ్), ఎం. కృష్ణయ్య (పీఆర్‌టీయూ), కె. శ్రీనివాసరాజు (పీపీటీడీ మజ్దూర్ యూనియన్), ఎన్. చంద్రశేఖర్ (క్లాస్-IV), పి.వి. సాయి కుమార్ (వ్యవసాయ), ఆర్. మధుకర్ బాబు (రవాణా శాఖ), జి.వెంకటరెడ్డి (పంచాయతీరాజ్ డిప్లొమా), పాము శ్రీనివాసరావు (ట్రెజరీ సర్వీసెస్), ఎస్. రాధమ్మ (ప్రభుత్వ నర్సులు), పి.రమేష్ (ఇరిగేషన్ ఎన్‌జీఓస్), వై.వి.డి. ప్రసాద్ (పంచాయతీ కార్యదర్శులు), ఆర్.ఎస్. హరనాథ్ (పే అండ్ అకౌంట్స్), బి. నరసింహులు (ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్), బి.వెంకటేష్ బాబు (కమర్షియల్ టాక్సెస్), ఎస్.ఎల్. సోమయాజులు (టెక్నికల్ ఆఫీసర్స్), టి. కృష్ణ కిషోర్ (ఐటీఐ & డీఎల్టీసీ స్టాఫ్ అసోసియేషన్), వి. రవి (జూనియర్ లెక్చరర్స్), జానీ పాషా షేక్ (గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు), సి.మారియా దాసు (ఏపీసీపీఎస్ఈఏ), కె. ప్రకాశ్ రావు (ప్రాథమిక ఉపాధ్యాయులు), ఎస్‌కే. సుభాని (వ్యవసాయ విస్తరణ అధికారులు), సయ్యద్ వాజిద్ రేహాన్ (ఇరిగేషన్, ఆర్‌డబీ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్), పి.క్రాంతి కుమారి (మహిళా & శిశు సంక్షేమ ఉద్యోగులు), జి.రామకృష్ణ (నాన్-గ్రాడ్యుయేట్ వెటర్నరీనరియన్స్ ఫెడరేషన్) తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కాక్రోచ్ సౌండ్ కంటిన్యూ...ప్లాన్ బీ కోసం ?

కాక్రోచ్ జనతా పార్టీ అని పేరు పెట్టి ఉద్యమించారు. సోషల్ మీడియా నుంచి నేరుగా గ్రౌండ్ లోకి వచ్చి పడ్డారు. జంతర్ మంతర్ వద్ద రాజకీయ పోరాటానికి దిగారు. కేంద్ర పాలకులను కూడా దిగి వచ్చేలా చేశారు. చివరికి అనుకున్నది సాధించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా అన్నది జరిగిపోయింది. విద్యార్థుల డిమాండ్లు అయితే నెరవేరాయి. దాంతో కాక్రోచ్ ఆందోళన కూడా ముగిసింది. కానీ కాక్రోచ్ అయితే ఇంకా సౌండ్ చేస్తూనే ఉంది. మరి ఆ సౌండ్ వెనక వ్యూహం ఏంటో అన్నది మాత్రం అర్థం కావడం లేదని అంటున్నారు. బూతులు మాట్లాడితే కేసులు పెడతారా అంటూ కాక్రోచ్ పార్టీ ఫౌండర్ అభిజిత్ దీప్కే ప్రశ్నిస్తున్నారు. కేవలం బూతులు మాట్లాడినంత మాత్రాన వెంటనే క్రిమినల్ కేసులు, ఎఫ్ఐఆర్‌లు పెట్టడం సరికాదని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఎవరైనా బూతులు మాట్లాడితే నేరుగా క్రిమినల్ ప్రొసీడింగ్స్ లేదా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం కంటే తొలి దశలో కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టం అందరికీ సమానం అని ఆయన హితవు చెబుతున్నారు. కేవలం సోషల్ మీడియాలో లేదా నిరసనలలో బూతులు మాట్లాడారనే కారణంతో కొందరిపై మాత్రమే ఎఫ్ఐఆర్‌లు వేయడాన్ని తప్పుబట్టారు. రాజకీయ పార్టీలకతీతంగా బీజేపీ ఐటీ సెల్ సహా అందరిపై ఇలాంటి నిబంధనలను ఒకేలా అమలు చేయాలని అభిజిత్ దీప్కే డిమాండ్ చేశారు. దీంతో ఆయన తన పోరాటానికి కామా మాత్రమే పెట్టారు తప్ప ఫుల్ స్టాప్ పెట్టలేదని అంటున్నారు. విద్యార్థుల బూతుల మీద ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల ఆందోళనలలో తనపైన మాత్రమే కాదు దివంగతురాలు అయిన తన తల్లిపై సైతం దూషణలకు పాల్పడటం పట్ల నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బూతులు దూషణలు ఏ సమస్యను పరిష్కరించలేవని పేర్కొంటూనే తప్పుదారి పట్టిన ఆ యువతను క్షమిస్తున్నట్లు ఆయన తెలిపారు. జంతర్ మంతర్ నిరసనల్లో కొందరు నాగరిక సమాజం హర్షించని రీతిలో తనను తన తల్లిని దూషించారని ప్రధాని మోదీ సోషల్ మీడియా వీడియోలో తాజాగా ఎత్తి చూపడం విశేషం. ఇలాంటి బూతుల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అయితే మార్పు రావాలని కోరుకునే యువతను శిక్షించడం కంటే సరైన మార్గంలో పెట్టాలని పిలుపునిచ్చారు. పేపర్ లీక్ కేసులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. అయితే దాదాపుగా మీడియాతో ప్రతీ రోజూ సీజేపీ ఫౌండర్ అభిజిత్ దీప్కే అందుబాటులో ఉంటున్నారు. ఆయన ఒక రోజు బీజేపీలో తనను చేరమంటున్నారు అని కామెంట్స్ చేసి సంచలనం రేపారు. తాజాగా విద్యార్థుల బూతుల విషయంలో కేసులు పెడితే బీజేపీ నేతల మీద పెట్టాలంటూ రివర్స్ ఎటాక్ చేశారు. ఇంకో వైపు చూస్తే విద్యార్థులను కేసుల పేరుతో వేధిస్తే తాను మళ్ళీ ఉద్యమిస్తాను అని కూడా భారీ స్టేట్మెంట్ ఇచ్చారు. దీనిని బట్టి చూస్తే సరైన అజెండా కోసం సీజేపీ ఫౌండర్ చూస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఏదో రూపంలో తొందరలోనే ఆయన మళ్ళీ జనంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఎందుచేతనంటే అభిజిత్ దీప్కే తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీమానా కోరుతూ డిమాండ్ చేశారు. ఇవన్నీ రాజకీయ స్వరాలే అని అంటున్నారు. చూడాలి మరి కాక్రోచ్ ఎపుడు రీసౌండ్ చేస్తుంది అన్నది.

# డీఎస్సీ అవకతవకలపై వైఎస్సార్‌సీపీ పోరాటం

**మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**

**ఆగస్టు 2న పాల ఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం**

**ఆగస్టు 6 నుండి 9 వరకు రిలే నిరాహార దీక్షలు, ఆగస్టు 10న భారీ ప్రదర్శన**

**విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయండి**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమరశంఖం పూరిస్తున్నట్లు ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉద్యమ కార్యాచరణను వివరించేందుకు స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ రాష్ట్రనాయకులు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ పరిశీలకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 2 తేదీన పాల ఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సమావేశాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు,నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ అక్రమాలపై అభ్యర్థులకు,యువతకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు,అలాగే 10వ తేదీన నిర్వహించే భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని విద్యార్థులను,యువకులను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని డివిజన్ పరిశీలకులు,స్థానిక నాయకులకు సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు ఎండి రుహుల్ల, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ బండి పుణ్యశీల, మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు, మాజీ కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎండి ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణ, యలకల చలపతిరావు, షేక్ హయత్, మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, మాజీ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, రాష్ట్ర నాయకులు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి వేద పరిరక్షణ ట్రస్టు కి రూ 1.15000 విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమ్మవారి వేద పరిరక్షణ ట్రస్ట్ విభాగమునకు నిమిత్తము పలగుమ్మి అఖిల్ విశ్వేన్ మరియు కుటుంబ సభ్యులు రూ. 1,15,000/- విరాళము అందజేశారు. సిరి లింగంపల్లి హైదరాబాద్ తెలంగాణ వాస్తవ్యులు ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విరాళము సమర్పించారు. ఈ విరాళమును ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ మరియు ఆలయ అర్చక స్వాముల సమక్షంలో భక్తిపూర్వకంగా అందజేశారు.

# ఉపనిషత్తులు భారతీయ జ్ఞానసంపదకు శాశ్వత దీప్తులు

**యువతలో విలువల వికాసానికి ఉపనిషత్తులే దిక్సూచి పద్మశ్రీ డాక్టర్ శోభారాజు**

**ఉపనిషత్ ఉద్యానవనమ్' గ్రంథావిష్కరణ సభలో మేధావుల విశ్లేషణ**




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1:(వార్తా ప్రభ ప్రతినిధి)**సనాతన భారతీయ తాత్త్విక చింతనకు, ఆధ్యాత్మిక వైభవానికి, విశ్వమానవ విలువలకు ఉపనిషత్తులు చిరస్థాయి జ్ఞాననిలయాలని ప్రముఖ గాయని, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ శోభారాజు పేర్కొన్నారు. శాశ్వత జీవన సత్యాలను ఆవిష్కరించిన ఉపనిషత్తులు నేటి యువతకు సైతం ఆచరణీయమైన జీవన మార్గదర్శకాలుగా నిలుస్తాయని ఆమె అన్నారు.ప్రముఖ రచయిత, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ కోదాటి వియ్యన్నరావు రచించిన 'ఉపనిషత్ ఉద్యానవనమ్' గ్రంథావిష్కరణ సభ సోమవారం విజయవాడలోని కె.బి.ఎన్. కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శోభారాజు గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.వ్యక్తిత్వ వికాసానికి, మానసిక పరిపక్వతకు, ఆత్మజ్ఞాన సాధనకు ఉపనిషత్తులు శాశ్వత మార్గదర్శకాలని ఆమె పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం వంటి మహోన్నత విలువలను యువతలో పెంపొందించే అపూర్వ శక్తి ఉపనిషత్తులకు ఉందన్నారు. వేదాంత సారాన్ని సులభమైన భాషలో వివరిస్తూ మానవ జీవిత పరమార్థాన్ని, ఆత్మ--పరమాత్మల మధ్యనున్న అద్వైత సంబంధాన్ని ఉపనిషత్తులు అత్యంత గంభీరంగా ప్రతిపాదిస్తాయని వివరించారు. ఆధునిక యువత సులభంగా గ్రహించే శైలిలో ఉపనిషత్తుల సారాన్ని అందించిన డాక్టర్ వియ్యన్నరావు తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవ చేశారని ఆమె ప్రశంసించారు.హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ ఉపనిషత్తులు జాతి, మత, కుల, ప్రాంత పరిమితులను అధిగమించి విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని, సర్వజన హితాన్ని ప్రతిపాదించే మహోన్నత గ్రంథాలుగా నిలిచాయని అన్నారు. శాశ్వత ధర్మాన్ని మానవజాతికి అందించిన ఆధ్యాత్మిక విజ్ఞాన సర్వస్వాలుగా ఉపనిషత్తులను అభివర్ణించారు.కె.బి.ఎన్. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాసు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పెరుగుతున్న నిరాశ, భయం, ఒత్తిడి వంటి మానసిక సమస్యలను అధిగమించేందుకు ఉపనిషత్తులు అందించే సానుకూల జీవన దృక్పథం అత్యంత అవసరమన్నారు. యువతలో ఆశావాదం, ఆత్మస్థైర్యం, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపనిషత్తుల అధ్యయనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రంథ రచయిత డాక్టర్ కోదాటి వియ్యన్నరావు మాట్లాడుతూ విలువలు క్షీణిస్తున్న ప్రస్తుత సమాజంలో, ముఖ్యంగా యువతలో భారతీయ తాత్త్విక సంపదపై అవగాహన పెంపొందించి, నైతిక విలువల పునరుద్ధరణ లక్ష్యంతోనే 'ఉపనిషత్ ఉద్యానవనమ్' గ్రంథాన్ని రచించినట్లు తెలిపారు. ఉపనిషత్తులలోని క్లిష్టమైన భావజాలాన్ని సామాన్య పాఠకుడికీ అర్థమయ్యే రీతిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్, పారిశ్రామికవేత్త టి. హేమవతి, అధ్యాపకులు, విద్యార్థులు, సాహితీవేత్తలు, ఆధ్యాత్మికాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తొలి ఉచిత 2డీ ఎకో స్కానింగ్ కేంద్రం ఏర్పాటు..

**● తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణకు కీలక అడుగు ● లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి ● 550 మంది గర్భిణీలకు ఉచిత అత్యాధునిక గుండె పరీక్షలు ● ముందస్తు గుర్తింపుతో మాతా,శిశు మరణాల నివారణే లక్ష్యంగా ● పశ్చిమ ప్రజా ఆరోగ్య రంగంలో రాష్ట్రానికి ఆదర్శం. ● .ఆదర్శ నియోజకవర్గంగా పశ్చిమ..రాజకీయాలకు అతీతంగా సేవలు.. ● డిమాండ్ చేసి పనులు చేపించుకోండి.. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గర్భిణీ స్త్రీలు, గర్భస్థ శిశువుల ఆరోగ్య సంరక్షణలో మరో వినూత్న అడుగు పడింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా) చౌదరి నాయకత్వంలో "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా గర్భిణీల కోసం ఉచిత 2డీ ఎకో స్కానింగ్ కేంద్రం ప్రారంభమైంది. గర్భిణీలకు అత్యాధునిక వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి తీసుకువస్తూ ప్రారంభించిన ఈ సేవలు మాతా,శిశు ఆరోగ్య రక్షణలో కీలక మైలురాయిగా నిలవనున్నాయి.

**గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగకరం..** ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ, గర్భధారణ అనేది వ్యాధి కాదని, అయితే గర్భధారణ సమయంలో తల్లి, గర్భస్థ శిశువులో ఏర్పడే గుండె సంబంధిత లోపాలు, ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం అత్యంత అవసరమని చెప్పారు. అందుకే 2డీ ఎకో స్కానింగ్ సేవలను ప్రతి గర్భిణీకి ఉచితంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమైన రోజునే ఈ సేవలను ప్రారంభించడం మరింత సంతోషంగా ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రస్తుతం గుర్తించిన సుమారు 550 మంది గర్భిణీలకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు.గర్భిణీల్లో వచ్చే గుండె స్పందనలో మార్పులు, పుట్టబోయే శిశువులో గుండె సంబంధిత లోపాలను ముందుగానే గుర్తించడం ద్వారా అవసరమైన వైద్య చికిత్స, జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యవంతమైన ప్రసవాలకు మార్గం సుగమం అవుతుందని వివరించారు. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆనందంగా ఉంటుందని, అదే సమాజాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్నప్పటికీ ప్రతి గర్భిణీకి ఇలాంటి కీలక వైద్య పరీక్షలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని సుజనా చౌదరి అన్నారు.విద్య, వైద్యం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతలేనని, అయితే ప్రభుత్వానికి తోడుగా సేవా సంస్థలు కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అదే సామాజిక బాధ్యతతో సుజన ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం ప్రజాప్రతినిధి ప్రతి ఒక్కరికీ సమానంగా సేవ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఓటు వేశారా లేదా, ఏ పార్టీకి చెందిన వారైనా, ధనిక--పేద అనే తేడా లేకుండా ప్రతి గర్భిణీ ఈ ఉచిత సేవలను వినియోగించుకోవాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గాన్ని ప్రజా ఆరోగ్యం, సంక్షేమం, వినూత్న సేవల్లో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లాలో కూడా విస్తరించండి..కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రభుత్వాసుపత్రుల్లో మాత్రమే ఎక్కువగా అందుబాటులో ఉండే 2డీ ఎకో స్కానింగ్ సేవలను ఉచితంగా ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. గర్భస్థ శిశువులో లోపాలను ముందుగానే గుర్తించి మాతా,శిశు మరణాల తగ్గింపులో ఈ సేవలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ నమూనాను జిల్లాలోని ఇతర నియోజకవర్గాలకు, గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించేలా సుజన ఫౌండేషన్ సహకరించాలని కోరారు.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు అవసరమైన గర్భిణీలను గుర్తించి ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పశ్చిమంలో పారదర్శక పాలన అందిస్తూ, అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి రోల్ మోడల్ గా నిలిచారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు , పశ్చిమ ఇన్చార్జ్ బుద్దా వెంకన్న అన్నారు.ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మహిళలు, గర్భిణీలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఎమ్మెల్యే సుజనా సేవా తత్పరుడని కొనియాడారు.ప్రజారోగ్యమే లక్ష్యంగా "సుజనా ఫౌండేషన్" అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బుద్దా వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమంలోడి ఏం హెచ్ ఓ శ్రావణ్, ఏపీ నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ,ఏపీ నాగవంశం సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆషా , జనసేన సీనియర్ నాయకులు అమ్మిశెట్టి వాసు, బాడిత శంకర్, తిరుపతి అనూష,టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, కోగంటి రామారావు, బీజేపీ నాయకులు పోతిన భేసు కంటేశ్వరుడు, దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు,దుర్గమ్మ మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్ , మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సుజనా ఫౌండేషన్ సీ ఈ ఓ సుధా ఉపాధ్యాయుల, గైనకాలజిస్ట్ డాక్టర్. దుర్గా శ్రీలక్ష్మి కూటమినేతలు పాల్గొన్నారు..

# ఇంద్రకీలాద్రిపై ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ బృందం.

**● శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న అంతర్జాతీయ ప్రముఖులు ● ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ యంత్రాంగం ● అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం**

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శనివారం ఉదయం ఆస్ట్రేలియా సహాయ మంత్రి (సిటిజన్‌షిప్, కస్టమ్స్, మల్టీకల్చరల్ వ్యవహారాలు మరియు అంతర్జాతీయ విద్యాశాఖ సహాయ మంత్రి జూలియన్ హిల్ తమ అధికారిక బృందంతో కలిసి దర్శించుకున్నారు.?ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా విజయవాడ విచ్చేసిన ఆస్ట్రేలియా బృందానికి, ఇంద్రకీలాద్రి రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకస్వాములు మంగళవాయిద్యాలు మరియు వేదమంత్రోచ్చారణల నడుమ స్వాగతం పలికారు.అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ మరియు వారి అధికార ప్రతినిధుల బృందాన్ని ప్రధాన ఆలయానికి తోడ్కొని వెళ్లారు. గర్భగుడిలోని మూలవిరాట్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని వారు కళ్లారా తిలకించి తన్మయం చెందారు.ఈ సందర్భంగా అర్చకస్వాములు వారికి ఆలయ ప్రాశస్త్యాన్ని, అమ్మవారి దివ్య చరిత్రను వివరించారు.?దర్శనానంతరం వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ ఆస్ట్రేలియా సహాయ మంత్రికి మరియు వారి బృంద సభ్యులకు అమ్మవారి శేషవస్త్రాలు, శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని, దివ్య ప్రసాదాలను బహూకరించి




గౌరవించారు.అంతర్జాతీయ ప్రముఖుల రాకను పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కొండపై, ఆలయ పరిసర ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.?ఈ కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధా వెంకన్న.



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ టీడీపీ ఇన్చార్జ్ గా ఇటీవల నియమితులైన టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిశారు తడిగడప లోని క్యాంపు కార్యాలయంలో కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా శుభాకాంక్షలు తెలియజేశారు..పశ్చిమ టీడీపీ ఇన్చార్జ్ గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు.. కూటమి నేతలందరితో కలిసి పని చేయాలని సూచించారు...

## 52 వ,డివిజన్ లో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం 52 వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ ఆధ్వర్యంలో రావి చెట్టు సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాటిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ బుద్దా వెంకన్న ,నూర్ భాషా చైర్మన్ కే నాగుల్ మీరా పాల్గొని వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయడం జరిగింది. కొండప్రాంత ప్రజలు కూటమి పాలనపై ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి హయాంలో పెన్షన్ 3000 రూపాయలకు చేరడానికి ఐదు సంవత్సరాల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వం.ప్రధాని మోడీ సహకారంతో పెన్షన్ మొత్తాన్ని 4000 రూపాయలకు పెంచింది.ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు మరియు 'తల్లికి వందనం' వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది గత ప్రభుత్వం ఇంట్లో ఒక్క బిడ్డను మాత్రమే చదివిస్తామని చెబితే,ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ సాయం అందిస్తుందినంద్యాలలోని ఒక మైనారిటీ కుటుంబంలో ఉన్న 11 మంది పిల్లలకు డబ్బులు వేశారన్నారు.డీఎస్సీ అక్రమాలపై జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు లోకేష్ బాబు సవాల్ విసిరారు.మొత్తం 3,36,307 మంది పాల్గొంటే అందులో 16,347 మందికి ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు.ఎక్కడైనా అవినీతి లేదా పక్షపాతం జరిగి ఉంటే జగన్ చర్చకు రావాలని బుద్దా వెంకన్న సవాల్ విసిరారు.లోకేష్ బాబు ఈ చర్చ కోసం ఆయన ఎటువంటి సెక్యూరిటీ లేకుండా, ఒంటరిగా రావడానికి కూడా సిద్ధమని ప్రకటించారు.ప్రజలు గత ఎన్నికలలో 151 సీట్ల నుండి కేవలం 11 సీట్లకు పరిమితం చేయడం ద్వారా జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారు.వారి తీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఒక్క సీటుకే పరిమితం అవడం ఖాయంకూటమి ఇంటింటికి ప్రచారం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందికూటమి సంక్షేమం, అభివృద్ధి పనుల పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు చంటి, 52 వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ , నందం భవాని ప్రసాద్, గోలి శీను, 52 వ జనసేన అధ్యక్షులు నల్లబిల్లి కనకారావు,ఎస్ ఏడుకొండలు , గణప రాము గారు, పాలంటి గంగాధర్, చీపుల్ల వెంకటేశ్వరరావు, తాడిచెట్టు అశోక్, దేవర కళ్యాణ్, దాసరి రమణ, నాగోతి వెంకటేష్, బోను నరేంద్ర, మాచర్ల నరసింహారావు,రాఘవ,కుంది రాము,కొల్లి దుర్గారావు,నాగరాజు ,పాలంటి ఆదినారాయణ,శ్రీను, గుర్రం వెంకటేశ్వరరావు, నూకరాజు, సారేపల్లి వినయ్, మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ పి ఎస్ ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ శేషగిరిరావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల నాయకులు, ఏపీ ఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య జన్మదిన సందర్భంగా విద్యాధరపురంవారి నివాసంలో కలిసి మొక్క, సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్టిసి బీసీ నాయకులు ఎం.వి.రావు, వి. జానకిరామ్, శేఖరం, ఎం.మోజేష్ తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో రావి లక్ష్మీనరసారెడ్డి



**చేజర్ల ఆగష్టు 01 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చేజర్ల మండల కేంద్రంలో పింఛన్లు పంపిణీ లో చేజర్ల మండల టీడీపీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసా రెడ్డి పాల్గొని పింఛను నగదును లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తూమాటి వీర రాఘవ రెడ్డి బీసీ సెల్ నాయకులు రంపాటి ప్రసాద్ బొరిగర్ల రాధాకృష్ణ మరియు స్వర్ణ గ్రామ వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# 98 లక్షలతో జిల్లా పరిషత్ సమావేశ మందిరానికి ఆధునిక హంగులు.!

● చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, సీఈఓ డాక్టర్ జె. అరుణ చేతుల మీదుగా ప్రారంభం.! ● 25 మండలాల పరిపాలనా అవసరాలకు అనుగుణంగా విస్తరణ.!
● మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గది.. చిన్నారుల కోసం చైల్డ్ కేర్ సెంటర్.! ● జిల్లా ప్రముఖుల చిత్రపటాలతో సమావేశ మందిరానికి ప్రత్యేక ఆకర్షణ.!

**మచిలీపట్నం ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):**కృష్ణా జిల్లా పరిషత్ కార్యాలయంలో రూ.98 లక్షల వ్యయంతో ఆధునికీకరించిన సమావేశ మందిరాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జె. అరుణ శనివారం ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలు, విశాలమైన సమావేశ వేదిక, మెరుగైన వసతులతో తీర్చిదిద్దిన ఈ మందిరం జిల్లా పరిపాలనా కార్యకలాపాలకు మరింత ఉపయోగపడనుంది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ, తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే కొత్త సమావేశ మందిర నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు తెలిపారు. పరిపాలనా, సాంకేతిక కారణాలతో కొత్త భవనం నిర్మాణం సాధ్యపడకపోవడంతో ప్రస్తుతం ఉన్న సమావేశ మందిరాన్నే ఆధునికీకరించి జిల్లా అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దామని చెప్పారు.పునర్వ్యవస్థీకరణ అనంతరం 25 మండలాలతో ఏర్పడిన కృష్ణా జిల్లా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమావేశ మందిరాన్ని మరింత విశాలంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు ఆమె తెలిపారు. సమావేశాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని వివరించారు.జిల్లా చరిత్రకు, వైభవానికి ప్రతీకగా దేశానికి విశిష్ట సేవలందించిన కృష్ణా జిల్లా ప్రముఖుల చిత్రపటాలను సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం




ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా గొప్పతనాన్ని ప్రతిబింబించేలా సమావేశ మందిరాన్ని రూపొందించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.అదే సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక విశ్రాంతి గదితో పాటు చిన్నారుల సంరక్షణ కోసం చైల్డ్ కేర్ సెంటర్‌ను కూడా ప్రారంభించారు. ఇందుకోసం సుమారు 10 లక్షల రూపాయలు మేర జిల్లా పరిషత్ నిధులను వినియోగించినట్లు అధికారులు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధులు నిర్వహించే సమయంలో కుటుంబ బాధ్యతలు,



చిన్నారుల సంరక్షణకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ సౌకర్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని నూతన సమావేశ మందిరం, మహిళా విశ్రాంతి గది, చైల్డ్ కేర్ సెంటర్‌ను పరిశీలించారు. జిల్లా పరిషత్ కార్యాలయ ఆధునికీకరణలో ఇది మరో కీలక ముందడుగుగా పలువురు అభిప్రాయపడ్డారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

పెండింగ్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి



**మచిలీపట్నం ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 2026 సెప్టెంబర్ 12వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని న్యాయస్థానాల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఇందులో సివిల్ కేసులు, రాజీకి వీలైన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్‌కు సంబంధించిన రాజీ కేసులు తదితర వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.వ్యాజ్యదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవార్లు

కన్నుల పండుగగా శాకంబరి అలంకారాలు
భక్తిశ్రద్ధలతో సారె సమర్పణ



**మచిలీపట్నం ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరి, శ్రీ పార్వతి దేవి శాకాంబరిగా దర్శనమిచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా అమ్మవార్లను పలు రకాల కూరగాయలతో కన్నుల పండుగగా శాకాంబరిగా అలంకరించారు. సువాసినులు అమ్మవార్లకు ఆషాడ సారి సమర్పించారు. తొలుత ఆలయం నుండి మహిళలు పసుపు, కుంకుమ, పూలు, జాకెట్ ముక్కలు, పలు రకాల మిఠాయిలతో ఊరేగింపుగా బయలుదేరారు. తిరిగి ఆలయం వద్దకు చేరుకున్నారు. పూజాదికాల తరువాత భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. నీరాజన మంత్రపుష్పాల అనంతరం తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఆలయ పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీ కాంతారావు, సహాయ కార్యదర్శి బైసని హయగ్రీవ రావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్

**చిత్తూరు, ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):**భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారిఅభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో




బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ తో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుం దన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్

ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

## చేజర్ల నూతన ఎస్సైగా అయ్యప్ప బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల ఆగష్టు 01 (వార్తాప్రభ)** చేజర్ల మండల పోలీస్ స్టేషన్ కి గత నాలుగు నెలల నుండి ఎస్సై లేక ఫిర్యాదుదారులు ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే.నెల్లూరు చిన్న బజార్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న అయ్యప్ప ను జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం చేజర్లకు బదిలీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా శనివారం చేజర్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఆయన తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రమాదాల నివారణ... రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యం

ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01(వార్తా ప్రభ ప్రతినిధి):** రోడ్డు భద్రతతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు అన్నారు. స్థానిక రింగ్ సెంటర్ లో ద్విచక్ర వాహనచోదకులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన చోదకులు భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాల రేటును తగ్గించాలని సూచించారు. వెహికల్ చలానా ఉన్నట్లు ఏపీకే ఫైల్ వచ్చినా, ఏదైనా మెసేజ్ వచ్చినా ఓపెన్ చేయవద్దన్నారు. చలానా కట్టాల్సి వస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్ లో కానీ, ట్రాఫిక్ సిబ్బందికి కానీ చెల్లించాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గించాల్సిన బాధ్యత పౌరులపై ఉందని చెప్పారు. పీఎం రహత్, గోల్డెన్ అవర్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా-వీవెన్స్ గ్రూప్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం






విజయవాడ **ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యాసంస్థ యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా (యూడబ్ల్యూఏ), వీవెన్స్ గ్రూప్ మధ్య విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల సహకార రంగాల్లో ఐదేళ్లపాటు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. విజయవాడలోని నోవోటెల్ వరుణ్ హోటల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఈ భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, శిక్షణ శాఖ సహాయ మంత్రి జూలియన్ హిల్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీవెన్స్ గ్రూప్ అధ్యక్షుడు అర్జున్ సురపనేని మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాల విద్యను స్థానిక అవసరాలకు అనుగుణంగా అందిస్తూ, భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. ఈ ఒప్పందం కింద ఆరోగ్యం, ఆడియాలజీ, పునరుత్పాదక ఇంధనం, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, సైబర్ భద్రత, బయోడిజైన్ తదితర రంగాల్లో సంయుక్త కార్యక్రమాలు చేపట్టనున్నారు. అలాగే ముంబై, చెన్నైలో యూడబ్ల్యూఏ క్యాంపస్‌ల ఏర్పాటుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన, పరిశ్రమల అనుసంధానానికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు రవి వేమూరు, యూడబ్ల్యూఏ డిప్యూటీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జెన్నిఫర్ హోవెల్, హెచ్‌సీఎల్‌టెక్ ప్రతినిధి సురేష్ బాబు, యూడబ్ల్యూఏ, వీవెన్స్ గ్రూప్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## యానాది చిన్నారులకు అండగా "హ్యూమానిటీ ఫౌండేషన్"

ఉచితంగా పాఠశాల దుస్తులు, విద్యా సామగ్రి పంపిణీ



**మచిలీపట్నం ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక దేవునితోట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 15 మంది యానాది విద్యార్థులకు "హ్యూమానిటీ ఫౌండేషన్" ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వం అందించిన దుస్తుల వస్త్రాలను కుట్టించుకోలేని విద్యార్థుల పరిస్థితిని గుర్తించిన సంస్థ, ప్రతి విద్యార్థికి రెండు జతల చొప్పున మొత్తం 30 పాఠశాల దుస్తులను సుమారు రూ.17 వేల వ్యయంతో ఉచితంగా కుట్టించి అందజేసింది.విద్యార్థుల చదువుకు అవసరమైన తెల్ల నోట్ బుక్స్, గీతల నోట్ బుక్స్ తదితర విద్యా సామగ్రిని కూడా పంపిణీ చేసి, వారి విద్యాభ్యాసానికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అవసరమైన వారిని గుర్తించి వారికి చేయూత అందించడం నిజమైన మానవత్వమని పేర్కొన్నారు. హ్యూమానిటీ ఫౌండేషన్ చేస్తున్న కృషి ఆదర్శనీయమని అభినందించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ శాఖ విశ్రాంత వలయ పరిశీలకుడు సాయి స్వరూప్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా హ్యూమానిటీ ఫౌండేషన్ అన్నదానం, విద్యా సహాయం, ఆర్థిక తోడ్పాటు, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు.ఫౌండేషన్ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అవసరమైన వారికి అండగా నిలుస్తామని తెలిపారు.ఫౌండేషన్ సభ్యులు విన్నకోట సంధ్య, వృక్షమిత్ర అశోక్, వెత్స సత్యనారాయణమూర్తి, పరిసే వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్, సామాజిక సేవకురాలు ఆశాజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా పంట కాలువ తవ్వకం పనులకు శ్రీకారం...

**కృత్తివెన్ను ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంటుమిల్లి మండలం చినతుమ్మిడి ప్రాంతంలో రైతుల సాగునీటి ని దృష్టిలో ఉంచుకుని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృషితో చిన తుమ్మిడి పంట కాలువ త్రవ్వకం పనులను శనివారం ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ అనుగుణంగా పంటలకు నీటి కొరతను లేకుండా కాలువ అభివృద్ధి నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, మండల కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి కి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ లక్ష్యం....టిడిపి కన్వీనర్ షేక్ సిరాజుద్దీన్



**చేజర్ల ఆగష్టు 01 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది.చేజర్ల మండల టిడిపి కన్వీనర్ షేక్ సిరాజ్ పాల్గొని పింఛను దారులకు పింఛను నగదు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయాలని లక్ష్యంతో ఉదయం 6 నుంచి వారి వారి ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది అలాగే అనేక సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అందిస్తుంది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బి వీరాఘవ రెడ్డి చేజర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి టిడిపి పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమవరపు హజరత్తయ్య మరియు కూటమి నాయకులు జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 26 వ డివిజన్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేశారు తెలుగుదేశం పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం పనిచేస్తోందన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి పార్టీ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ,సొసైటీ చేర్మెన్ కోయ నెహ్రు, డైరెక్టర్ రాగాల జమలయ్య, వైస్ చెర్మన్ చుట్టకుదురు శ్రీనివాస్, కొత్తపల్లి ప్రకాష్ చుట్ట కుదురు వాసు మేడ శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యులు హైదర్,బయ్య రాము,పులి దాసు, నిమ్మల రాజు చినుకుని విజయ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మాధురికి ఘన సత్కారం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు కార్యకర్తలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురిని ఆ పార్టీ నేతలు శనివారం ఘనంగా సత్కరిం చారు. కొండపల్లి బీజేపీ కార్యా లయంలో ఆమె పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేత నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) మాట్లాడుతూ ప్రజలకు మంచి సేవలు అందించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. యుగంధర్, మల్లేశ్వరరావు, తిరుపతి నాయుడు, బెనర్జీ, పార్థసారథి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరం

**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు శ్రీకారం**



**సంగం ఆగస్టు 01(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని దువ్వూరు ఈహెచ్‌డబ్ల్యూ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు వివరించారు. ఐసీడీఎస్ సీడీపీఓ పి సునీలత మాట్లాడుతూ పుట్టిన శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే పోషకాలు సమృద్ధిగా ఉంటాయని పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిపాలే ఉత్తమ ఆహారమని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## వెల్దుర్తిపాడులో ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పర్యటన...

**పెన్షన్ల పంపిణీ, ఇంటింటికి టీడీపీ, డొంక రోడ్ల ప్రారంభం**



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 1( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం, వెల్దుర్తిపాడు గ్రామానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తొలుత ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనేదే మా ఉద్దేశం. అర్హులైన ప్రతి ఒక్కరికీ నెల నెలా గౌరవప్రదంగా పెన్షన్ అందేలా చూస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నాం అని తెలిపారు.

**డొంక రోడ్ల ప్రారంభం** అనంతరం గ్రామ రైతులకు రాకపోకలకు ఎంతో ఉపయోగపడే రెండు డొంక రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ రోడ్ల ప్రత్యేకత ఏమిటంటే, వాటిని ప్రభుత్వ నిధులతో కాకుండా స్థానిక యువ నాయకుడు పొన్నం బాలాజీ తన సొంత నిధులతో, గ్రామ రైతుల సహకారంతో గ్రావెల్‌తో నింపి అందుబాటులోకి తీసుకురావడం. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఇబ్బందిగా ఉన్న ఈ రెండు డొంక రోడ్లను బాలాజీ చొరవతో పూర్తి చేయడాన్ని గ్రామస్థులు హర్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నం బాలాజీ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వం చేసే పనులతో పాటు, పొన్నం బాలాజీ లాంటి యువకులు తమ సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం. రైతుల కోసం రెండు డొంక రోడ్లను గ్రావెల్‌తో నింపి, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడం గొప్ప విషయం. బాలాజీ చూపిస్తున్న చొరవ మిగతా యువతకు ఆదర్శం అని కొనియాడారు. దీనికి స్పందించిన పొన్నం బాలాజీ మాట్లాడుతూ ఇది నా బాధ్యత. రైతులకు, గ్రామ ప్రజలకు ఉపయోగపడే ఏ చిన్న పని అయినా చేస్తాను. ఎమ్మెల్యే సహకారంతో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తాం అని తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభంఇదే కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని కూడా ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ, తెలుగుదేశం పార్టీ పాలనలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికే పెద్దపీట వేస్తుంది. రాష్ట్ర అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఈకార్యక్రమంలోపెనుగంచిప్రోలు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, పోలంపల్లి మునీర్ చైర్మన్ పొన్నం బాలాజీ, రామిరెడ్డిపల్లి టిడిపి నాయకులు కొత్తపల్లి బ్రహ్మం, కొండూరు టిడిపి నాయకులు బుజ్జి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గజ్జి కృష్ణమూర్తి, ఆలయ చైర్మన్ చుంచు రమేష్, మాదినేని వెంకట్రావు, గుమ్మడిదుర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు కంచేటి రాంబాబు, వెల్దుర్తిపాడు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రాచావుల ఆంజనేయులు, 203 బూతు బి.ఎల్.ఓ ముచ్చు రాంబాబు, సీనియర్ నాయకులు బండి నాగేశ్వరావు, ఆరుదల రమేష్, బండి ఆంజనేయులు, మునగా రామకృష్ణ, ముక్కు ప్రశాంత్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 578మంది రోగులకు ఉచిత వైద్యం...



**గుడ్లవల్లేరు: ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 578మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, నేత్ర సమస్యలకు గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు హనుమకొండ భవాని బందం, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ పీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను డాక్టర్ వెంకట్రావు పంపిణీ చేశారు. ఆదివారం వచ్చే రోగులకు విజయవాడ కామినేని హాస్పటల్, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

# పోషకాహార రంగం.. ఉపాధికి స్వర్ణద్వారం

**- మహిళల ఆర్థిక సాధికారతకు వినూత్న మార్గాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 01(వార్తా ప్రభ ప్రతినిధి):** పోషకాహార ఉత్పత్తులు, విలువ ఆధారిత ఆహార పదార్థాల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, మహిళల ఆర్థిక సాధికారతకు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా-రైజ్.. నేటివ్ టేబుల్, ఫిక్కీ ఎఫ్ఎల్‌వో విజయవాడ సంస్థల భాగస్వామ్యంతో ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం స్వయం సహాయక సంఘ మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. పోషకాలు మెండుగా ఉండే బ్రౌన్ గుడ్ల ఉత్పత్తి విధివిధానాలపై అవగాహన కల్పించారు. సహజ సిద్ధమైన పద్ధతుల్లో కోళ్ల పెంపకం చేపట్టడం, పోషకాలతో కూడిన గుడ్ల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలను వివరించారు. యాంటీబయోటిక్స్‌ను ఉపయోగించకుండా కేవలం సహజమైన మేత, ఉన్నతమైన పోషకాలతో కోళ్లను ఎలా పెంచాలో వివరించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలకు నెలవైన గుడ్ల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సహజసిద్ధంగా పండించే ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. ఇదే సమయంలో పోషకాహారానికి పెద్ద అండ అయిన గుడ్లను సమృద్ధిగా విటమిన్ డి, బీ12తో మరింత పోషకాల గనిగా మార్చేందుకు నేటివ్ టేబుల్ కృషిచేస్తోందన్నారు. సహజ ఆహార ఉత్పత్తులతో సుస్థిర ఆదాయం సమకూరడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌కు అందించడం ద్వారా మహిళలు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, సుమబిందు అట్లూరి (ప్రమాణ్ పౌల్ట్రీస్), నేటివ్ టేబుల్ మేనేజింగ్ పార్టనర్ చరిత మూల్పూరి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడమే కాదు... స్ట్రాప్ (క్లిప్) తప్పనిసరిగా బిగించాలి

**● పీఎం రాహత్ పథకం ద్వారా మన తోటి వారి ప్రాణం కాపాడండీ ● తల్లిదండ్రులు ఒక జన్మనిస్తే, వారి ప్రాణం కాపాడి మరో జన్మని ఇచ్చిన ప్రాణదాతగా మారండి ● వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు పిలుపు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఆదేశాలు ప్రకారం, ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షేక్ షరీన్ బేగం ఆదేశాలతో, వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు శనివారం వన్ టౌన్ అమ్మవారి టెంపుల్ దగ్గర రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు నాణ్యమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించడంతో పాటు, హెల్మెట్ స్ట్రాప్ (క్లిప్)ను కూడా సరిగా బిగించాలని అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సూచించారు. చాలా మంది హెల్మెట్‌ను తలకు పెట్టుకున్నప్పటికీ స్ట్రాప్‌ను బిగించకుండా ప్రయాణిస్తున్నారని, ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ జారి పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయాలు అయ్యి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల హెల్మెట్ ధరించడం మాత్రమే కాకుండా, దాని స్ట్రాప్‌ను తప్పనిసరిగా బిగించుకోవాలని ప్రతి వాహనదారుడికి విజ్ఞప్తి చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, మితమైన వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకపోవడం వంటి రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ప్రజలకు ఫైన్స్ విధించడం మా లక్ష్యం కాదని ప్రతి ఒకరు హెల్మెట్ ధరించే విధంగా మార్పు తీసుకురావాలి అనేదే మా లక్ష్యమని తెలిపారు. వాహదారులు అందరూ గమనించాలని కొంతమందికి సైబర్ నెరగాళ్లు మీయొక్క వాహనాలకు చలానా ఉంది అమౌంట్ కట్టాలి అని లింకులు పంపిస్తున్నారని దయచేసి అలాంటి లింకులను ఎవరు ఓపెన్ చేయవద్దని తెలిపినారు. ట్రాఫిక్ చలనాలు కట్టదలచిన వారు ఏపీ పరివాహన, లేదా మీ ఫోన్ పే లో కట్టవచ్చు అని తెలిపినారు. దయచేసి ఇలాంటి ఫేక్ లింకులు పెట్టే వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తతో వహించాలని తద్వారా సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలని తెలిపినారు. ఈ యొక్క లింకుల పట్ల మీకు తెలియనప్పుడు దగ్గరలోని ఏదైనా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి PM-RAHAT (పథకం గురించి ప్రజలకు వివరించారు. ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో 7 రోజుల వరకు లేదా గరిష్ఠంగా రూ 1.5 లక్షల వరకు నగదు రహిత అత్యవసర వైద్య చికిత్స అందించే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులకు తక్షణ చికిత్స అందించి విలువైన ప్రాణాలను కాపాడడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే దగ్గరలో ఉన్నవారు ఎవరైనా గానీ తక్షణ స్పందించి దగ్గరలో ఉన్న హాస్పిటల్లో చేర్పించి వారికి ప్రాణాలు కాపాడినట్లయితే వారికి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదగా 25 వేల రూపాయలు నగదు పురస్కారం ఇస్తున్నారని తెలిపినారు. ప్రతి పౌరుడు ఆటో తోలేవారు గానీ, రోడ్డుపై నిరీక్షించేవారు గానీ, కారులో వెళ్లేవారు గానీ, బస్సులో ప్రయాణించేవారు గానీ, ఇతర పనిమీద బయటికి వచ్చేవారు ఎవరైనా గాని రోడ్డు భద్రతపై బాధ్యతతో వ్యవహరించి, ఎవరికైనా మనకు దగ్గరగా యాక్సిడెంట్ అయిన ఎడల వెంటనే స్పందించి రోడ్డు ప్రమాద బాధితులకు అందుబాటులో ఉన్న పీఎం రహత్ అనే అపర సంజీవినీ అయినా ఈ పథకం ద్వారా గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించి తల్లిదండ్రులు ఒక జన్మని ఇస్తే మీరు మరో జన్మ ఇచ్చిన ప్రాణదాతలు కావాలనీ ఎసిపి రామచంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఉమామహేశ్వర , ఆర్ఎస్ఐ శ్రీధర్ మరి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో పోయిన రూ.4 లక్షలు గంటల్లోనే రికవరీ

**సంగం పోలీసుల సత్వర స్పందన.. బాధితురాలికి నగదు అప్పగింత**





**సంగం ఆగస్టు 01 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ పోగొట్టుకున్న రూ.4 లక్షల నగదు ఉన్న బ్యాగును సంగం పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గంటల వ్యవధిలోనే రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు. పోలీసుల సత్వర స్పందనతో భారీ మొత్తం సురక్షితంగా దక్కింది. అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన కంచర్ల భవాని తన అల్లుడికి ఇచ్చేందుకు రూ.4 లక్షల నగదుతో కడప డిపోకు చెందిన బద్వేల్--నెల్లూరు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆత్మకూరు సమీపంలోని నెల్లూరుపాలెం వరకు బ్యాగు తన వద్దే ఉందని నిర్ధారించుకున్న ఆమె, బుచ్చిరెడ్డిపాలెం చేరుకునే సరికి బ్యాగు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. సంగం వద్ద దిగిన ప్రయాణికులు పొరపాటున బ్యాగును తీసుకెళ్లి ఉండొచ్చని భావించిన ఆమె, ఆర్టీసీ సిబ్బంది సూచన మేరకు సంగం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు బస్సు సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో బస్సును సంగం పోలీస్‌స్టేషన్ వద్ద నిలిపించి హైవే పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో హైవే పక్కన కొబ్బరిబొండాలు విక్రయించే కృష్ణ ఇచ్చిన సమాచారంతో హోంగార్డులు అంకమ్మ, దుండిగం వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలిని అక్కడికి పిలిపించి బ్యాగును చూపించగా అది తనదేనని ఆమె గుర్తించారు. బ్యాగులోని రూ.4 లక్షల నగదు యథాతథంగా ఉండటాన్ని నిర్ధారించిన పోలీసులు అనంతరం నగదును ఆమెకు అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి నగదును రికవరీ చేసిన సంగం పోలీసుల సేవలను బాధితురాలు భవాని అభినందించారు. గాలింపులో సహకరించిన హోంగార్డులు అంకమ్మ దుండిగం వెంకటేశ్వర్లు సమాచారం అందించిన వ్యాపారి కృష్ణను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# తెల్లవారుజామునే ఇంటి వద్దకు పెన్షన్

**చంద్రగిరిలో లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు**



**చంద్రగిరి, ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలోని బజారు వీధి, కోట, ఆకుతోట వీధి, కావమ్మ గుడి వీధి తదితర ప్రాంతాల్లో శనివారం తెల్లవారుజామునే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు అర్హులకు వారి పెన్షన్ మొత్తాలను అందజేశారు. దీంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ టౌన్ అధ్యక్షుడు సక్కురి ధనుంజయ రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ లోకేష్ రాయల్, బూత్ ఇన్‌చార్జ్ రవితేజ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టౌన్ అధ్యక్షుడు సక్కురి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేయడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితి, సంక్షేమం గురించి ఆరా తీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరేలా కృషి చేస్తున్నామని నాయకులు తెలిపారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ, గతంలో పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం అధికారులు, సిబ్బంది నేరుగా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతోందని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, దివ్యాంగులకు ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా మారిందని అభిప్రాయపడ్డారు.

# గాంధీ గారే నా... మనం కూడా అలాగే నడవవచ్చు...



పిల్లలతో గేమ్స్ కాదు...వాళ్ళు ఏది మనసుకు ఎక్కినా... మనల్ని వదిలిపెట్టరు...ఈ మధ్య పిల్లల్ని ఎంటర్టైన్ చేయడం కోసం వందే భారత్ రైలు ఆట మొదలు పెట్టాం. శబ్దం రాకుండా నడవాలి. ఆ ఆట సక్సెస్ అయింది. ఇప్పుడు మట్టిలో గాంధీ నడక. షూస్ వేసుకుని, షూస్ వేసుకోకుండా ఇద్దరు పిల్లలు అటు ఇటు సహాయకులుగా గాంధీజీకి అభా గాంధీ, మనూ గాంధీలా పాదరక్షలు లేకుండా మట్టిలో నడవడం కాన్సెప్ట్.. పిల్లలకు మట్టితో అనుబంధం తగ్గిపోయింది. దానితో రోగనిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది. పిల్లలే కాదు పెద్దలు కూడా మట్టిలో నడవడం, మట్టితో అనుబంధం చాలా అవసరం. భూమి నుంచి అయస్కాంత శక్తి మన శరీరంలోకి ప్రవేశించే దారి అరి పాదాలు.. వాటిని ఖరీదైన షూస్ తో కట్టేసి వాకింగ్ చేస్తున్నాం. ఆ షూస్ బ్యాడ్ కండక్టర్ ఆఫ్ నేచురల్ రేస్. అయినా మోకాళ్ళ జాగ్రత్త కోసం షూస్ తప్పదు. కానీ నడిచే అరగంటలో పది నిమిషాలు ఉత్త పాదాలతో కాలినడక మట్టిలో నడవడం శ్రేయస్కరం. ఎవరో ఏదో అనుకుంటారని ఫాల్స్ ప్రెస్టేజ్ కి పోవద్దు.మా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లో కాళ్ళకు చెప్పులు లేకుండా నడిచే అలవాటు పరిచయం నాతోనే. ఒక పెద్దాయన పలకరించి కాళ్ళకు చెప్పులు లేకుండా నెమ్మదిగా నడిచేది మీరే కదా...అని అడిగారు. మరో కళ్ళ డాక్టర్ ఆయన అలా నడిస్తే కాళ్ళకు ప్రోబ్లం రావచ్చు ఏదైనా గుచ్చుకుని అని కామెంట్ వదిలారట. ఒకే ఆడిటర్ మీరు చేసేది కరెక్టే..కానీ గడ్డి మీద నడవడం బెస్ట్ ఏమో? ఇలా మొత్తానికి నా ఖాళీ పాదాల నడక మహిళా వాకర్స్ కి కూడా చర్చనీయాంశం అయింది. నేను నడిచేటప్పుడు ఆ బ్యాచ్ ఎదురొస్తే... నాకు గడ్డి వైపు..నేల సాఫీగా ఉన్న దారి వదిలి పక్కకు వెళ్లి చిన్న కన్ సర్న్ చూపి వెళ్లిపోయేవారు. అందరూ ఛల్ మోహన రంగా అంటూ షూస్ తో వాకింగ్ చేస్తే నేను ఒట్టి పాదాలతో అడుగులో అడుగు వేసుకుంటూ పోతాను... ఈ ప్రక్రియ లో ఉన్న రహస్యం గురువు గారు చెప్పారు. చిన్న చిన్న రాళ్ళు పాదాలకు ఆక్యుప్రెషర్ గా పనిచేసి రక్త ప్రసరణ పెంచుతాయి... ఫలితంగా డయాబెటిస్, బి.పి. కొంత కంట్రోల్ అవుతాయి. ఎలక్ట్రో మేగ్నెటిక్ తరంగాలు నేరుగా భూమి నుంచి శరీరంలోకి ప్రయాణించి శక్తి సామర్థ్యాలను అందిస్తుంది... పాదాలు దూరంగా కాకుండా దగ్గరగా వేసుకుంటూ నడిస్తే మోకాళ్ళ చింత లేదు...నడకను సీరియస్ గా కష్టపడి చేయడంతో పాటు ఇలాంటి టెక్నిక్స్ ద్వారా ఆస్వాదనా, ఆనందం పొందవచ్చు. మట్టిలో నడిచే నడకకు గాంధీజీ నడక ఒక ముద్దు పేరు...మా పిల్లలకు ఈరోజు గాంధీజీ నడక పరిచయం చేయటం గర్వకారణం..

మీరు కూడా సింపుల్గా గాంధీజీ నడక నాతో పాటు చేయకూడదూ....

**-డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది). గుడివాడ**

## డాగురే సురక్షా యోజనకు అపూర్వ స్పందన

**మొదటి రోజు ఫోటో ట్రేడ్ షో విజయవంతం**

**50కిపైగా స్టాల్స్‌తో ఫోటోగ్రఫీ రంగానికి కొత్త ఊపు**



**హనుమాన్ జంక్షన్/విజయవాడ, ఆగస్టు 1(వార్తాప్రభ)**ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ కానూరులోని మన కళ్యాణ వేదికలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ షో శనివారం ఘనంగా ప్రారంభమైంది. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ కంపెనీలు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగానికి సంబంధించిన 50కిపైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. నూతన సాంకేతిక పరికరాలు, కెమెరాలు, లైటింగ్, వీడియో ఎక్విప్‌మెంట్ తదితరాలను ప్రదర్శనకు ఉంచగా, ఫోటోగ్రాఫర్లు విశేష ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు, అసోసియేషన్ నాయకులను ఘనంగా సన్మానించారు. అలాగే డాగురే ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ల కుటుంబాల ఆర్థిక భద్రత కోసం రూపొందించిన 'డాగురే సురక్షా యోజన' పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకానికి ఫోటోగ్రాఫర్ల నుంచి విశేష స్పందన లభించగా, తొలి రోజే పెద్ద సంఖ్యలో సభ్యులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఎన్.వి.వి.ఎస్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆర్.వి. అప్పారావు, రాష్ట్ర అధ్యక్షుడు పోసిన వీరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి మద్దాల శేఖర్, గౌరవాధ్యక్షులు మధు, చెక్కా రాంబాబు, గోపీకృష్ణ రెడ్డి, తాడి రంగారావు, గంటా శ్రీనివాస్, పద్మప్రియ చంద్రారెడ్డి, మరీదు హరిబాబు, అభిమన్యు, కోసూరి మాధవరావు, ఊరా శ్యామ్, సంకూరి బుజ్జి, బి. కోటేశ్వరరావు, మడపల్లి రవి, నెల్లూరు శ్రీధర్, భరత్ కుమార్, బి. ప్రభాకర్, అనిల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. మొదటి రోజు ఫోటో ట్రేడ్ షోకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైభవంగా మహా రుద్ర హోమం మరియు పూర్ణా హుతి.....



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 1( వార్త ప్రభ )**శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నందు శ్రీయుత కమిషనర్, దేవ దాయ ధర్మదాయ శాఖ , గొల్లపూడి వారి ఉత్తర్వులను అనుసరించి లోక కళ్యాణార్థం వరుణ జపము, రుద్ర హోమం, ఘట్టాభిషేకములలో భాగంగా మూడవ రోజు కార్యక్రమములో శనివారము నాడు మహా రుద్ర హోమం మరియు పూర్ణాహుతి వైభవంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో ఆలయ ప్రధాన అర్చకులు, పురోహితులు వేదపండితులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు....

# ఆరుగొలనులో '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం

## -ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం ఆరుగొలనులో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లలో ఆరుగొలనులో రూ.1.89 కోట్ల అభివృద్ధి పనులు పూర్తిచేయగా, రూ.73 లక్షల జల్ జీవన్ మిషన్ పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రెండేళ్లలో 9,281 ప్రజా సమస్యలకు పరిష్కారం చూపినట్లు వెల్లడించారు. రైతుల సమ-స్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఆయన, లేఖల రాజకీయాలు చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు హితవు పలికారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇలపర్రు రూటులో బస్సుల కొరతపై.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు విద్యార్థుల ఫిర్యాదు



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నేటి యువతరం సమస్యలపై చైతన్యం కలిగి ఉండడం శుభపరిణామం అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు శనివారం ఉదయం గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను విన్నవించారు. ఇలపర్రు టు గుడివాడ రూటులో ఉదయం వేళ ఒకే సర్వీస్ ఉండటంతో బస్సులో నిలబడేందుకు కూడా స్థలం లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో డిపో అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. విద్యార్థుల సమస్యను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము వెంటనే ఆర్టీసీ ఆర్‌ఎం తో ఫోన్ లో మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఇలపర్రు రూటులో స్టూడెంట్స్ స్పెషల్ సర్వీస్ నడపాలని, లేదా ఉదయం, సాయంత్రం రెండు సర్వీసులు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే రాముకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల సమస్యపై తక్షణం స్పందించిన ఎమ్మెల్యే చర్యలపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, దానేటి సన్యాసిరావు, మాజీ సర్పంచ్ లు మసిముక్కు వేణుగోపాల్, సింగాల రాధాకృష్ణ వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో "గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ"ని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**గుంటూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచు కోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# ఐ.టి.ఐ కోర్సుల నందు రెండవ విడతలో అడ్మిషన్స్ పొందుటకు దరఖాస్తుల ఆహ్వానం..

**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** 2026-27/28 విద్యా సంవత్సరమ-ునకు గాను ఐ.టి.ఐ కోర్సుల నందు రెండవ విడతలో అడ్మిషన్స్ పొందుటకు ఈనెల 10వ తేదీ వరకు పొడిగించడమైనది. ఈ క్రమంలో కృష్ణా జిల్లా లో గల ప్రభుత్వ ఐ.టి.ఐ మరియు ప్రైవేటు ఐ.టి.ఐ లలో మిగిలియున్న సీట్ల భర్తీ చేయుటకు గాను ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవలసినదిగా తెలియపరచటమైనది. ఎస్ఎస్‌సి (10వ తరగతి) పాస్ అయిన అభ్యర్థులు మరియు 8వ తరగతి పాస్‌అయిన అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయు చున్నాము. ప్రభుత్వ ఐ.టి.ఐ & ప్రైవేటు ఐ.టి.ఐ లలో చేరగోరు అభ్యర్థులు itiadmissions.ap.gov.in/iti ద్వారా ప్రభుత్వ / ప్రైవేటు ఐ.టి.ఐ లలో ది. 10-8-2026 లోపుగా తమ దరఖాస్తును రిజిస్ట్రేషన్ చేసుకోనగలరని కె.బి.ఆర్ ప్రభుత్వ ఐ.టి.ఐ., ప్రధానాధికారి మరియు కన్వీనర్ ఓ. మంజులా దేవి తెలియజేసారు. మరిన్ని వివరములకు జిల్లా కన్వీనర్ కార్యాలయము, కె.బి.ఆర్ ప్రభుత్వ ఐ.టి.ఐ., గుడివాడ నందు ఏర్పాటు చేయబడిన హెల్ప్ డెస్క్ నందు సంప్రదించవలెను. ఎటువంటి కాల్ లెటర్స్ పంపబడవు. దరఖాస్తులు పూర్తి అయన అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ లతో తమ దగ్గరలో గల ప్రభుత్వ లేదా ప్రైవేటు ఐ.టి.ఐ.లలో 11వ తేదీ లోపుగా వెరిఫికేషన్ చేయించుకొని ప్రిన్సిపాల్ ద్వారా అప్రూవల్ చేయించుకొన వలయును. అలాచేయబడిన వారి పేర్లు మాత్రమే మెరిట్ లిస్టు లో నమోదు కాబడును.

# రోటరీ ఆధ్వర్యంలో 40 మంది నిరుపేద, వికలాంగ మహిళలకు నిత్యావసర కిట్ల పంపిణీ..

## ● సేవా కార్యక్రమంలో రోటరీ సభ్యుల భాగస్వామ్యం..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద, వికలాంగ మహిళలకు నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. స్థానిక నలంద పాఠశాల సమీపంలోని పుట్టపర్తి సాయిబాబా మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది నిరుపేద మరియు వికలాంగ మహిళలకు నిత్యావసరాలకు సంబంధించిన కిట్లను అందజేశారు.

**మహిళలకు చేయూత :** కిట్లలో రోజువారీ అవసరాలకు ఉపయోగపడే నిత్యావసర సరుకులు ఉన్నాయి. వాటిని అందుకున్న మహిళలు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న సహాయ-మే అయినా తమకు ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

**రోటరీ సభ్యుల భాగస్వామ్యం.. :** ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు గుళ్లపల్లి కిరణ్ బాబు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే రోటరీ లక్ష్యమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. కార్యదర్శి గండు నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం చేయాలని, సమాజంలోని బాధ్యతగల పౌరులుగా మనం అందరికీ సహాయపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రోటరీ సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు, సిహెచ్ సూర్యచంద్రరావు, పూర్వ అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కాకు తనయ్,బండి కల్యాణిల జన్మదిన సందర్భంగా "మయూరి శ్యామ్" సేవా కార్యక్రమాలు...





**గూడూరు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఆడంబరాలకు దూరంగా, పేదల సేవలో తరిస్తున్న ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ దాత మయూరి శ్యామ్ యాదవ్ తన కుటుంబ సభ్యుల పుట్టినరోజును పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మయూరి శ్యామ్ యాదవ్ మనవడు కాకు తనయ్ యాదవ్, కోడలు కళ్యాణిల జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, సందర్శకుల సౌకర్యార్థం 5 కుర్చీలను ఉచితంగా అందజేశారు. అనంతరం మధ్యాహ్నం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ (అన్నదానం) చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ: ?"నేటి కాలంలో పుట్టినరోజుల వంటి ప్రత్యేక సందర్భాలలో ఆడంబరాలకు పోకుండా, సమాజంలోని ఆపన్నులకు సాయం చేయడమే అత్యంత అభినందనీయమన్నారు. 'సేవే నిజమైన దైవత్వం' అని నమ్మి మయూరి శ్యామ్ యాదవ్ కుటుంబం సమాజ శ్రేయస్సు కోసం ముందుకు రావడం ప్రశంసనీయమని, వారి సేవా నిరతి సమాజంలో మరికొందరికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు కుమార్ నాయుడు, విఎంసి మెంబర్ వెంకటేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డి, పెంచలయ్య, విజయ్, సంచి మును ప్రసాద్, నాగేంద్ర, ఆస్పత్రి సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# రచ్చ కకెక్కుతున్న పెడన పిహెచ్ సి ఉద్యోగుల మధ్య విభేదాలు

## ● ఆధిపత్యం పోరుతో అల్లరవుతున్న వైనం

## ● ఉన్నతాధికారుల జోక్యం తప్పదు




**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగుల మధ్య విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ఎవరికి వారే ఆధిపత్యపోరు కోసం పాకులాడుతున్నారు. వేలాది రూపాయలు జీతాలుగా తీసుకుంటూ సుక్రమంగా విధులను నిర్వహించవలసిన వీరు ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పుకుంటూ అల్లరి పాలవుతున్నారు. వారిమధ్య ఏర్పడిన లొసుగులను పత్రికలకు అందిస్తూ ఆరోగ్య కేంద్రాన్ని అల్లరి పాలు చేస్తున్నారు. వీరు అసలు ఏమనుకుంటున్నారో అర్థం కావడం లేదు. ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు తెలియటం లేదు. వీరు చేయవలసిన పనిని చేయకుండా పక్కనోడు ఏం చేస్తున్నాడో ఆరాలు ఎక్కువైపోతున్నాయి. ఉన్నతాధికారులకు ఆకాశరామన్న ఫిర్యాదులు చేస్తూరోగులను గాలికొదిలేసి టైం గడిపేస్తున్నారు. పీహెచ్సీలో జరుగుతున్న వ్యవహారాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఉంది.

# ఏపీ అభివృద్ధికి బిజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

## ● సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోడితో అద్భుతమైన ప్రగతి..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం భోగాపురం అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ను ప్రారంభిస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ గుడివాడ ఒకటవ మరియు రెండవ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మన్యం దొర అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ నాయకుడు అల్లూరి సీతారామరాజు అనీ వారు చేసిన త్యాగాలను గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ఉత్తరాంధ్రలో భోగాపురంలో ఏర్పాటు చేసే ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కి అల్లూరి సీతారామరాజు పేరుని పెట్టి వారిని గౌరవించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ మరో పట్టణ అధ్యక్షుడు కోనేటి వెంకటేష్ ఎస్ ఐ ఆర్ ఇన్చార్జి ఎర్రపోతు అర్జున్ లింగం చిట్టిబాబు జిల్లా విమర్శ కార్యదర్శి జి ఫణి కుమార్, మహిళా మోర్చా నాయకురాలు బోనం గోపిక నాగ కనకదుర్గ, సాయి, కొత్త వెంకట చలపతిరావు, గానుగుల రాజా, ఓబిసి ముత్య జిల్లా నాయకులు అంకమరాజు, శాలిని సోషల్ మీడియా కన్వీనర్ గోపి తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

# కార్మికుడి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మద్ది జానీ 14 వ వార్డు పెద్ద కాల్వ సెంటర్ గుడివాడ అడ్రస్ కలిగిన నివాసి గుడివాడ ఆటో నగర్ లో బాడీ బిల్డింగ్ మేస్త్రి గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల అనారోగ్య కారణంవల్ల ది 25 -7- 2026న మరణించడం జరిగింది. మరణించిన ఆ కార్మికుని కుటుంబానికి ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఖ. 403/ఐజూ/ఎజీూ (శ్రామిక హక్కుల పోరాట సంఘం అనుబంధం) ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈరోజు అనగా ది 01-08-2026న అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి లక్ష్మణరావు, అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్ నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఆత్మూరి విజయ్ కుమార్, కల్వకుంట నాగరాజు రెడ్డి నాగరాజు పాల్గొన్నారు.

# జనతా వారధి ప్రజా సమస్యల వేదికలో - చిలుకూరి రాంకుమార్



**రౌతులపూడి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు పూ-ర్వ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్ అధ్యక్షతన ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా వారధి అనే సమస్యల పరిష్కార వేదికలో ముఖ్య అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి ఆయాగ్రామ ప్రజా సమస్యలపై ప్రజలు తమ తమ సమస్యలను ఆర్జీల రూపంలో స్వీకరించారు.అనంతరం రామ్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనతా వారధిలో భాగంగా ఆంధ్రాలో మూడు పార్టీల కలయికతో ఏర్పడి మూడు సంవత్సరాల జరుగుతున్నందున ఎటువంటి సమస్య అయినా బిజెపి కార్యాలయంలో ప్రజా సమస్యలను ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆర్జీల రూపంలో తీసుకొని ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందన్నారు కొంతమంది లేనిపోని విషయాలు జోక్యం చేసుకొని టిడిపి నాయకులు కొంతమంది విచ్చలవిడిగా ప్రవర్తించి ఈ మండలాన్ని అభాసుపాలు అయ్యే విధంగా ప్రవర్తించడం జరుగుతుందని, అది మంచిది కాదని రాబోయే రోజుల్లో ఈ విధానాన్ని కొనసాగాలంటే ఆ నాయకులు ఎన్డీఏతో కలిసికట్టుగా పనిచేసే ఆలోచన ఉండాలని తెలిపారు.ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి ఈనెల 19వ తేదీన జల్దాం ఎస్ టి దర్బార్ కు వచ్చినటువంటి వారికి అనేక సమస్యలపై ప్రజలు తెలియజేయడం జరిగిందన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి హాజరు కాకుండా నన్ను పోలీసులు అడ్డుకోవడం జరిగిందని మీకు అందరికీ తెలిసిన విషయమే ఆ విషయంలో ప్రభుత్వం దృష్టికి, బిజెపి పెద్దలకు తెలియ చేయడం జరిగిందని తొందర్లోనే విషయాలను మీ పాత్రికేయుల ద్వారా తెలియ చేస్తానని తెలిపారు. అలాగే ఈ మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రజా సమస్యలపై నేను పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి భాజపా కార్యకర్తలు యామన దొర, చిట్రా పాపారావు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్ షిప్ లో మూలపాడు విద్యార్థుల సత్తా




**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నియోజకవర్గ స్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో మూలపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాల్లో నిలిచి సత్తా చాటారు. మైలవరంలోని ఎల్ బీఆర్ సీఈలో జూలై 28న జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వి.సుధీర్, కె.హర్ష, వర్ధన్, ఎన్.హెచ్.నారాయణ మూర్తి, టి.సాయి వర్ధన్, ఆర్.నిఖిల్, దాస్ రాజ్, ఎన్.కళ్యాణ్, నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వాలీబాల్ లో పి.హర్ష, అమర్నాథ్ ఎంపిక య్యారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను హెచ్‌ఎం టి.డేవిడ్ రాక్ ఫెల్లర్, పీడీలు ఎస్.కె.రషీద్, ఎస్.కె.మొహమ్మద్ వహీదా బేగం, ఎన్ సీసీ టీచర్ బి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు వి.మంజుల, సిహెచ్.మురళీ కృష్ణ రాజు అభినందించారు.

# పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం

## -రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు



**కైకలూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొన్నమండ లక్ష్మణస్వామి వ అగ్నికుల క్షత్రియ జాతిపిత పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 7న రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో జారీ చేసిన సందర్భంగా, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల అగ్నికుల క్షత్రియులు కృతజ్ఞతా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు వ్యక్తం చేశారు. అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించి, 120 రకాల ఔషధాలను తయారు చేసి దేశ విదేశాలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సమాజానికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ఫలితంగానే 1927లో జి.ఓ. నెం. 271 ద్వారా "అగ్నికుల క్షత్రియులు" అనే అధికారిక గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నమండ శ్యాంబాబు, మోకా వెంకటేశ్వరరావు, కొక్కలగడ్డ ఆంజనేయులు, తిరుమలశెట్టి ఈశ్వర్, పరశురాముడు, నడకుదుటి గణపతి, కొల్లాటి సత్యనారాయణ, పొన్నాల లక్ష్మణరావు, పొన్నమండ పెంటయ్య, వల్లభు రాజేష్, బొమ్మాడి సింహాచలం, తిరుమాని కృష్ణమూర్తితో పాటు కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల అగ్నికుల క్షత్రియ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసానికి అండ- ప్రతి ఇంటికి భరోసా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు

## ● కోడూరులోఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు



**కోడూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఆత్మవిశ్వాసానికి అండ, ప్రతి కుటుంబానికి భరోసా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అని నిరుపేదల ముఖంలో చిరునవ్వును చూడటమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఈరోజు కోడూరు గ్రామంలో స్థానిక నాయకులు సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాగిత శివప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, పిల్లి మల్లికార్జున రావు, బూత్ ఇన్చార్జిలు గోలి సాంబశివరావు,బండే వెంకటేశ్వరరావు , మహమ్మద్ ఇమ్రాన్, స్థానిక నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాడు ఇన్ చార్జి.. నేడు షాడో

## ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అధికారి హవా

- పేరుకే సబ్ రిజిస్ట్రార్.. పెత్తనం అంతా ఆయనదే
- సబ్ రిజిస్ట్రార్ వాటా మామూలే... ఈయన రేటు సప'రేటు'
- ఏసీబీ దాడులు చేసినా.. తీరుమారని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- అధికారుల ఉదాసీనత దేనికి నిదర్శనం




**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది తీరు మారడం లేదు. గతంలో ఏసీబీ అధికారులు దాడులు చేసినా మార్పు లేదు. యథావిధిగా తమ పంథాను కొనసాగిస్తున్నారు. నాడు ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన సమయంలో అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో ఏసీబీ అధికారులు మూడు రోజులు దాడులు చేశారు. అంతేకాకుండా ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది గృహాలపై సైతం దాడులు చేశారు. ప్రస్తుతం ఆయన సబ్ రిజిస్ట్రార్ కు షాడోగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తన కబంధ హస్తాల్లో పెట్టుకున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఇయన పేరుకే సూపరిండెంట్ అయినా కార్యాలయం మొత్తం ఆయన కనుసన్నల్లోనే నడుస్తుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కు చెల్లించాల్సింది చెల్లించేస్తే.. ఈయన రేటు సప'రేటు'గా ఉంటుందని అంటున్నారు. గతంలో ఎన్నో వివాదాస్పద రిజిస్ట్రేషన్లు చేసి ఎన్నో ఆరోపణలు మూట కట్టుకున్న ఈయన ఇప్పుడు కూడా కార్యాలయంలో తన హవానే నడిపిస్తున్నారని చెప్పుకుంటున్నారు. డాక్యుమెంట్ రైటర్లు మొత్తం ఆయన చెప్పిందే చేయాలి.... లేకుండా డాక్యుమెంట్ లు ముందుకు కదలవని అంటున్నారు. మండల పరిధిలోని కొటికలపూడిలో జరిగిన వివాదాస్పద రిజిస్ట్రేషన్ ఈయన చలవేనని తెలిసింది. ఈయన చేసిన పనికి తహసీల్దార్ సైతం సస్పెండ్ అయి ఇంట్లో కూర్చున్నారు. ఈ షాడోపై మాత్రం చర్యలు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొందరు బ్రోకర్లను తన చేతిలో పెట్టుకొని బడా బాబులు రియల్ ఎస్టేట్, అక్రమ రిజిస్ట్రేషన్లు సైతం తాపీగా చేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతి షాడోపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మైలవరం నియోజకవర్గంలో 2,64,459 మంది ఓటర్లు

## ఎస్ఐఆర్--2026 ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**మైలవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఎస్ ఐ ఆర్(సర్ -2026)లో భాగంగా 82--మైలవరం శాసనసభ నియోజక వర్గానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను స్థానిక తహశీల్దార్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అబ్దుల్ దరియ శనివారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో మొత్తం 2,64,459 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,27,737 మంది పురుషులు, 1,36,702 మంది మహిళలు, 20 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

**మండలాల వారీగా ఓటర్ల వివరాలు:** రెడ్డిగూడెం మండలంలో 36,534 మంది, మైలవరంమండలంలో 51,816 మంది, జి.కొండూరు మండలంలో 45,260,కొండపల్లి లో 47,162 మంది,ఇబ్రహీంపట్నం మండలంలో 31,670 మంది,విజయవాడ రూరల్ మండలం లో 52,017 మంది ఓటర్లు ఉన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలపై అభ్యంతరాలు, సవరణలు లేదా క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 01, 2026 నుంచి ఆగస్టు 30, 2026 లోగా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈ ఆర్ ఓ), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లేదా బూత్ లెవల్ అధికారికి సమర్పించాలని తహశీల్దార్ అబ్దుల్ దరియ సూచించారు. ఫారం-6 ద్వారా అర్హత కలిగిన నూతన ఓటర్ల పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు అనీ, ఫారం-7 ద్వారా ఓటరు జాబితాలో నమోదైన అనర్హుల పేర్ల తొలగింపు లేదా నమోదుపై అభ్యంతరాలు తెలియజేయుటకు దరఖాస్తు సమర్పించవచ్చు అనీ,ఫారం-8 ద్వారా అదే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరొక పోలింగ్ స్టేషన్ కు ఓటరు నమోదును మార్చుటకు, అలాగే ఓటరు జాబితాలో పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, వయస్సు, ఫోటో లేదా ఇతర వ్యక్తిగత వివరాలలో సవరణలు చేయుటకు దరఖాస్తు సమర్పించవచ్చు అని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అబ్దుల్ దరియ తెలియజేశారు. గడువులో అందిన దరఖాస్తుల ను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# స్నేహానికన్నా విలువైనది ఈ లోకాన లేదు

## నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం




అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఆదివారం నాడు జరుపుకుంటున్నారు. నాకు స్నేహితులకు కొదవలేదు బ్యాక్ టు స్కూల్ గ్రూప్ పేరుతో పెడన జడ్పీ స్కూల్ పదవతరగతి స్నేహితులం ఇప్పటికీప్రతి రోజూ టచ్ లోనే ఉన్నాము. ఎక్కడెక్కడో వున్నారు. అయినా అందరం పెడనలోనే ఉన్నట్టు ఫీల్ అవుతాము. స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా.. కడదాక నీడలాగ నిను వీడి పోదురా..,దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్.. వాస్తవం రా దోస్త్.. నువ్వే నా ప్రాణం" అంటూ సినీ కవులు కవిత్వం రాసినా.. స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే...!అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం. స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మా, నాన్న అక్క తమ్ముడు, చెల్లెలు అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చినా స్నేహితులను మాత్రం మననే ఎంచుకోమన్నాడు. అందుకే మంచి స్నేహాన్ని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుంది. రేపు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం గొప్పదనం ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..!భరించడమే నిజమైన స్నేహం..!స్నేహితుడి కోపాన్ని.. లోపాన్ని భరించడమే నిజమైన స్నేహం..!ఎదుటి వాడిలోని కోపాన్ని, లోపాన్ని భరించే వాడే నిజమైన స్నేహితుడు అంటారు. స్నేహం అనేది ఇలా ఉండాలి అలా ఉండాలి అంటూ దానికి ఒక నిర్దిష్టమైన లెక్కలు అంచనాలు ఉండవు. మనకు గురువులా బోధించి, దారి చూపి తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు. మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు. అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలు ఒకరికొకరు పంచుకుంటారు. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధం స్నేహం. తమకు అవసరమైనప్పుడు కనీసం మాట సాయం చేయడానికైనా ఆప్తమిత్రులు ఉన్నారనే భావం మన కష్టాల తీవ్రతను తగ్గిస్తుంది. వారితో చర్చించి సమస్యకు పరిష్కారం కనుక్కొనాలనే ఆలోచనను కూడా కలిగిస్తుంది. మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం. కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం..ప్రతీ రోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం, ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడనే నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని, మనసుకు ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే నిజమైన స్నేహితుడు కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉంటాడు అంటారు. ఒక్కోసారి కుటుంబసభ్యులతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితుల మధ్య జరిగే అతి సాధారణ ప్రక్రియ. ఇక ఈ స్నేహితుల రోజు వెనుక ఉన్న కథ ఏంటో ఒకసారి తెలుసుకుందాం..! 1935వ సంవత్సరం ఆగస్ట్ మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు ఆ తరువాత రోజైన ఆదివారంనాడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని "నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే"గా ప్రకటించింది. కమ్మనైన పదం స్నేహం..సృష్టిలో అమ్మ తర్వాత కమ్మనైన పదం స్నేహం. ఇక అప్పటినుంచి ఈ ఫ్రెండ్‌షిప్ డే అలా అలా వ్యాపిస్తూ విశ్వవ్యాప్తమయ్యింది. స్నేహం అనేది ఇద్దరు పరిచయస్తుల మధ్య మాత్రమే ఉండే బంధం కాదు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు.... ప్రతీ వ్యక్తిలో ఉండాల్సిన ముఖ్యమైన భావన. స్నేహం అనేది ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల మధ్య పొరపచ్చాలు తగ్గి ఒకరినొకరు అర్థం చేసుకుని మసులుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. దీనివలన సమస్యలు తీవ్ర రూపం దాల్చకముందే పరిష్కారమవుతాయి. స్నేహంగా ఉన్నప్పుడు అనుమానం, కోపం, ద్వేషం కూడా దరిదాపులకు రావడానికి జంకుతాయి. కాని ఒక్కోసారి స్నేహం కూడా దుర్వినియోగం అయ్యే అవకాశాలు చాలా ఉంటాయి. అందరినీ స్నేహితులని నమ్మి మోసపోవడం కంటే ముందే జాగ్రత్త పడడం మంచిది. నకిలిగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. స్నేహాన్ని అడ్డం పెట్టుకుని మోసం చేసే నకిలిగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ప్రతీదానికి మంచి చెడు ఉన్నట్టే స్నేహం విషయంలోనూ ముందు జాగ్రత్త, నమ్మకం చాలా ముఖ్యం.. యువతీ, యువకులే కాక అరమరికలు లేని స్నేహానికి గుర్తుగా ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం ఎంతో ఉత్సాహంగా ఈ రోజును జరు పుకుంటారు. ఈ రోజుల్లో "అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం" యువత మధ్య పెద్ద క్రేజ్‌గా మారింది. తమ స్నేహితులను కలవడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారు. స్నేహితుల ఇళ్లకు వెళ్లి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కడుతుం టారు. ఇలాగే స్నేహంలోని సరిగమలను ఆస్వాదిస్తూ.. ముందుకు సాగుదాం...



-పుట్టి కృష్ణప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్

# లోకమన్యునికి ఘన నివాళి




**కృత్తివెన్ను,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 క్యాబినెట్ సభ్యుల ఆర్థర్యంలో భీమవరం వాకర్స్ గవర్నర్ క్యాంప్ ఆఫీసు నందు శనివారం లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా తిలక్ చిత్ర పటానికి వాకర్స్ గవర్నర్ వాకర్ వడుపు గోపి క్యాబినెట్ సెక్రటరీ వాకర్ కొప్పినీడి సూర్యప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో విప్లవాత్మక జ్వాలలు రగిల్చిన "అశాంతి పితామహుడు" లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అని స్వరాజ్యం నా జన్మహక్కు దానిని నేను పొందుతాను అనే తిలక్ నినాదం లక్షలాది భారతీయులకు స్ఫూర్తి నిచ్చిశీ దని గణేష్ ఉత్సవాలు,శివాజీ ఉత్సవాలు ప్రజల్లో దేశభక్తిని, ఐక్యతను పెంచడానికి కృషిచేశారని,అతివాదిగా పేరుగాంచిన తిలక్ "వందేమాతరం" అని రాసినందుకు రాజద్రోహంకేసు లో 6సంవత్సరాలు మండలే జైలులో కఠిన కారాగార శిక్షానుభవించారు." హోమ్ రూల్ లీగ్ "స్థాపించి దేశమంతా తిరిగి ప్రసంగాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి హనుమంతరావు ప్రసాద్ మహేష్, నరసింహారావు రఘుబాబు రామరాజు గోపాలకృష్ణ కృష్ణంరాజు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ & డైమండ్స్ బ్రాండ్ అంబాసడర్‌గా ఎంఎస్ ధోనీ




**విజయవాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ):** ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆభరణాల రిటైలింగ్ సంస్థ అయిన మలబార్ గోల్డ్ & డైమండ్స్, భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీని తమ నూతన బ్రాండ్ అంబాసడర్‌గా నియమించుకున్నట్లు ప్రకటించింది. ఈ దీర్ఘకాలిక భాగస్వామ్యం ద్వారా 'ది రెస్పాన్సిబుల్ జ్యువెలర్' అనే తమ బ్రాండ్ సూత్రాన్ని, వ్యాపారంలో పారదర్శకతను మరియు వినియోగదారులకు ప్రాధాన్యతనిచ్చే విలువల పట్ల ఉన్న నిబద్ధతను మరింత బలోపేతం చేయనున్నట్లు సంస్థ తెలిపింది 'మలబార్ ప్రామిసెస్' ద్వారా కస్టమర్ విశ్వాసం వినియోగదారులు పారదర్శకత, నిజాయితీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, ఈ నిబద్ధతకు 'మలబార్ ప్రామిసెస్' ద్వారా కార్యరూపం దాలుస్తున్నట్లు సంస్థ స్పష్టం చేసింది. ఇందులో భాగంగా: 100% BIS హాల్‌మార్క్ ఆభరణాలు, ప్రతీ సహజ వజ్రానికి 28 నాణ్యతా పరీక్షలు, ఎలాంటి దాగి ఉన్న ఛార్జీలు లేకుండా పారదర్శక ధరలు, హామీతో కూడిన బైబ్యాక్, జీవితకాల ఉచిత నిర్వహణ, ఉచిత బీమా ఉంటాయి .ఈసందర్భంగాఎం. పి. అహమ్మద్ చైర్మన్, మలబార్ గ్రూప్ మాట్లాడుతూ "గత 33 సంవత్సరాలుగా నైతిక వ్యాపార విధానాలు, నాణ్యతే మాకు మార్గదర్శకంగా నిలిచాయి. ఎంఎస్ ధోనీ తన నిజాయితీ, క్రమశిక్షణ ద్వారా కోట్లాది మంది విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఆయన రాక మలబార్ కుటుంబానికి ఎంతో ఆనందదాయకం" అని పేర్కొన్నారు.

**ఎంఎస్ ధోనీ:** "విశ్వాసం అనేది మాటలతో కాదు, నిలకడైన కార్యాచరణతో సంపాదించాల్సింది. మలబార్ గోల్డ్ పారదర్శకత, బాధ్యతాయుత విధానాలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. కస్టమర్లు పూర్తి అవగాహన, విశ్వాసంతో కొనుగోళ్లు చేసేలా ప్రోత్సహించే ఈ ప్రయాణంలో భాగం కావడం సంతోషంగా ఉంది" అని తెలిపారు. టీవీ, ప్రింట్, డిజిటల్, రేడియో, సినిమా,అవుట్ ఆఫ్ హోమ్ మరియు రిటైల్ వేదికల ద్వారా మలబార్ సంస్థ చేపట్టబోయే అతిపెద్ద వినియోగదారుల ప్రచార కార్యక్రమాల్లో ఇదొకటిగా నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 450కి పైగా షోరూమ్‌ల ద్వారా ఈ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు

## జాయింట్ కలెక్టర్ :వైఖోమ్ నైజీరియా దేవి



**అమలాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి అన్నారు. కామనగరువు లో సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛను అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా పింఛను సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పెన్షన్ లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

- ఈ నెల 7న రామచంద్రపురంలో మెగా జాబ్ మేళా
- గోడపత్రికను ఆవిష్కరించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 7వ తేదీన రామచంద్రపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడపత్రికను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సుమారు 11 ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని, మొత్తం 700కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళా, పురుష అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు అర్హులని పేర్కొన్నారు. కంపెనీల నిబంధనల మేరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9000831156, 9948404165, 9988853335, 8712655686 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఓ. నాగబాబు, ఏపీఎస్ఎస్‌డీసీ రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆర్. రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమక్షంలో సాయినాధ్ హోటల్ అధినేత కుమార్తె జన్మదిన వేడుకలు

## ఆశాజ్యోతి లో కేక్ కట్ చేసి స్వీట్లు, విందు భోజనం ఏర్పాటు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్‌కు చెందిన సాయినాధ్ హోటల్ అధినేత, జనసేన పార్టీ నాయకులు అల్లాడశెట్టి నాగేశ్వరరావు కుమార్తె అల్లాడశెట్టి సుజ్ఞత జన్మదినోత్సవాన్ని శనివారం ఆశాజ్యోతి దివ్యాంగుల సంక్షేమ సంస్థలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సుజ్ఞత దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడి వారికి ప్రత్యేకంగా మధ్యాహ్న విందు భోజనం ఏర్పాటు చేసి ఆత్మీయంగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో అల్లాడశెట్టి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాటు ఆశాజ్యోతి సంస్థ నిర్వాహకులు మరీదు వెంకటస్వామి, మరీదు మాధవీలత తదితరులు పాల్గొని సుజ్ఞతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ లో "గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ"ని ప్రారంభించిన ఇన్ బ్రూ బెవరేజెస్




**రాజమండ్రి, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆల్కో బెవరేజ్ కంపెనీలలో ఒకటైన ఇన్ బ్రూ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీని ప్రారంభించి ఈ విస్కీ యొక్క ఉనికిని విస్తరించింది. ఇది రుచుల నాణ్యతలను నిర్ణయించగల వినియోగదారుల కోసం దిగ్గజ భారతదేశపు స్పిరిట్స్ బ్రాండ్స్ ను పునరుద్ధరించాలని కంపెనీ వారి కలను బలపరుస్తోందని స్పిరిట్స్, ఇన్ బ్రూ బెవరేజెస్ ట్రేడ్ మార్కెటింగ్ ప్రధాన అధికారి అభిషేక్ వొహ్రా చెప్పారు. 'డైమండ్ వాలీ బాటిల్'గా చాలామందిచే ఎంతో ఇష్టంగా గుర్తుంచుకోబడిన ఈ బ్రాండ్, నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఉత్తమమైన విస్కీని పరిచయం చేస్తూనే తన సుసంపన్నమైన వారసత్వాన్ని నిలిపి ఉంచుతూనే ప్రీమియం కొత్త గుర్తింపుతో ఆవిష్కరించబడుతోందన్నారు. ఉన్నతమైన బ్లెండ్ మరియు ప్రీమియం ప్యాకేజింగ్ తో ఈ ప్రారంభం మధురస్మృతుల అంశాలను కలుపుతుంది. 100 శాతం పులిసిన తృణ ధాన్యాల గింజలతో ఉపయోగించి తయారైన, గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ ఓక్ పీపాల్లో పరిపక్వానికి వచ్చిన దిగుమతి చేసుకున్న స్కాచ్ చో నైపుణ్యంగా మిశ్రమం చేయబడింది, ఇది మృదువైన, శుద్ధి చేయబడిన రుచిని అందిస్తుంది మరియు నాణ్యత మరియు ప్రామాణికతను కోరుకునే వినియోగదారులను ఆకర్షిస్తుందన్నారు. కొత్త ప్రీమియం ప్యాకేజింగ్ సొగసుదనం, స్వచ్ఛత మరియు అరుదుకు నిలిచిన సొగసైన బంగారు మరియు ఆకుపచ్చ రంగులతో కూడిన దాని విశిష్టమైన డైమండ్ కట్ బాటిల్ ద్వారా బ్రాండ్ యొక్క గొప్పదనం వేడుక చేస్తోంది. విలక్షణమైన బంగారు రైల్స్, ప్రీమియం క్లోజర్స్ మరియు ఉత్తమమైన వివరాలు విస్కీ యొక్క సుసంపన్న లక్షణం మరియు పనితనంను సూచిస్తాయని చెప్పారు. గ్రీన్ లేబుల్ బారెల్ స్పెషల్ విస్కీ సంప్రదాయం మరియు వినూత్నతలు యొక్క పరిపూర్ణమైన మిశ్రమం, మరియు ఈ డిజైన్ బ్రాండ్ యొక్క ఉన్నతమైన నాణ్యతను సూచిస్తుందని అన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా తాతా విఠల్



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య చేతులమీదుగా ఆంధ్ర రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా తాత విటల్ నియామక పత్రం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు మహిళా అధ్యక్షురాలు కె .నూకానమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా తాత విఠల్ నియామకశీ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాత విటల్ మాట్లాడుతూ ఈ పదవి కోసం సహకరించిన కృష్ణాజిల్లా అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావ్ కి పెడన నియోజకవర్గ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన బాధ్యతలు పూర్తిగా నెరవేరుస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ఫ్రెండ్స్ డే వేడుకల్లో ఉత్సాహంగా బ్యాడ్మింటన్ పోటీలు.





**కూకట్ పల్లి, ఆగస్ట్1 (వార్తాప్రభ):** అంతర్జాతీయ ఫ్రెండ్స్ డే సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధి లోని ఎస్‌ఎల్‌వీ ప్రో బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలు క్రీడా ఉత్సాహంతో సాగాయి. స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్నేహబంధాన్ని చాటుతూ హోరాహోరీగా పోటీపడ్డారు. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోటీల్లో నరహరి-–నరేష్ జోడీ అద్భుత ఆటతీరుతో విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విష్ణు యాదవ్ –అజయ్ చింతల ద్వితీయ స్థానాన్ని దక్కించుకోగా, సురేందర్ అండ్ టీం తృతీయ బహుమతిని అందుకుంది. చందు-–బ్రహ్మారెడ్డి జోడీ చతుర్థ స్థానంలో నిలిచి బహుమతిని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, యువతలో ఆరోగ్యకరమైన పోటీతత్వంతో పాటు స్నేహస్ఫూర్తిని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విజేతలను అభినందించారు

## ప్రేక్షకుల అభినందనలు అందుకున్న "మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫోరం"ప్రదర్శనలు





**శేరిలింగంపల్లి,ఆగస్టు 1 (వార్తాప్రభ):**గురుపౌర్ణిమ సందర్భంగా మాదాపూర్ శిల్పారామంలో పరంపర మ్యూజిక్ అండ్ డాన్స్ ఫోరం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం,కథక్ నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. నాట్య గురువు సంజయ్ జోషి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కథక్ గురువులు అర్చా మిశ్ర, సుబ్రత్ సర్కార్, ఆర్తి శంకర్, ప్రేరణ అగర్వాల్, సోమదాస్, షరంజీత్ కౌర్, కంచం దీక్షిత్ తదితరులు తమ శిష్యబృందాలతో కలిసి ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు అందించారు. కార్యక్రమానికి ప్రముఖ కూచిపూడి నాట్య గురువు పద్మశ్రీ దీపికా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గురుపూజోత్సవంలో పాల్గొన్నారు. కళాకారుల ప్రతిభను అభినందించి గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ వందన,గురు వందన, విష్ణు వందన,తీన్తాల్, నిరతత హర శంభో,తుంగ తుంగ తదితర కథక్ నృత్యాంశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

## జవహర్ నగర్ లో ఘనంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా పుట్టినరోజు వేడుకలు



**జవహర్ నగర్, ఆగస్ట్ 01:(వార్తా ప్రభ):**జవహర్ నగర్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ సోషల్ మీడియా కన్వీనర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుతారీ రమేష్ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అతని నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో వికలాంగులను నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్,పెరిక సునీత, భాగ్యలక్ష్మి, సదానందం,నాగమణి, పెద్దమెతరీ రాము, లింగంపల్లి రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కీసర సర్కిల్ జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన శైలేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పల్లపురవి, రెడ్డి శెట్టి మహేష్, పివిఎం శ్రీనివాస్, సందీప్, తదితరులు పాల్గొని రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.
**జవహర్ నగర్, ఆగస్టు 01:(వార్తా ప్రభ)**

# ప్రాథమిక విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది.

### ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,ఆగస్టు 1 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కార్నర్ స్టోన్ సాఫ్ట్‌వేర్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.22 లక్షలతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదుల భవనాన్ని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రాథమిక విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని,ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ తరగతి గదులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా కార్పొరేట్ సంస్థలు విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, సీఎస్ఆర్ ద్వారా సేవలందిస్తున్న ప్రతినిధులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత,పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మియాపూర్‌లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియన్ పాఠశాలకు శంకుస్థాపన జరిగిందని, కొండాపూర్,చందానగర్ ప్రాంతాల్లో కోర్ అర్బన్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యారంగ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్నర్ స్టోన్ సీఎస్ఆర్ ప్రతినిధులు కిరణ్, ఉషారాణి, భార్గవి, పవన్, తేజ్‌కుమార్, నిర్మల, హరి చైతన్య, మంజుల, శ్రీకాంత్, శ్రీనివాసరావు, నికిత, జన్య ఫౌండేషన్ ప్రతినిధులు సురేంద్ర, చిరంజీవి, నాయకులు ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్, రవిచంద్ర రెడ్డి, అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### హైదర్ నగర్ లో అతిపెద్ద ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభించిన

# "ది చెన్నై షాపింగ్ మాల్"





**కూకట్ పల్లి, ఆగస్ట్ 1(వార్తాప్రభ):**కూకట్ పల్లి హైదర్ నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ లో "ది చెన్నై షాపింగ్ మాల్" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అతిపెద్ద ఎగ్జిబిషన్ సేల్ ను సినీనటి అనసూయ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు నుండి తొమ్మిదవ తేదీ వరకు ఈ మెగా ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఈ మెగా సెల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ లేటెస్ట్ కలెక్షన్స్ పైన ప్రత్యేకమైన ఆఫర్స్ పెడుతూ వినియోగదారులకు సరసమైన ధరలకే ఈ అవకాశాన్ని అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ తొమ్మిది రోజుల్లో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి వెంకట్ రెడ్డి,కృష్ణారావు,చెన్నై షాపింగ్ మాల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ పురస్కరించుకుని ఆలయాలకు ప్రభుత్వ చెక్కుల పంపిణీ

- **ముఖ్య అతిథులుగా పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్, మాజీ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు: ఎమ్మెల్యే రామచందర్ నాయక్**



**జగద్గిరిగుట్ట, ఆగస్టు 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట డివిజన్‌లో బోనాల పండుగను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలకు ప్రభుత్వ ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, మాజీ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ కమిటీ ప్రతినిధులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచందర్ నాయక్, మాజీ కార్పొరేటర్లు మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల ఉత్సవాలకు ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత ఉన్నాయని తెలిపారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, సోదరభావంతో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అర్హత కలిగిన అన్ని అమ్మవారి ఆలయ కమిటీలకు ప్రభుత్వ ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ (ఎక్స్) చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు కె. జైహింద్, అశోక్, వేణు యాదవ్, యాదగిరి, ప్రవీణ్ కుమార్ గుప్తా, బ్రహ్మానంద చారి, సత్తిరెడ్డి, విగ్నేష్, మహేందర్ గౌడ్, ముఖేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌లతో పాటు పలు ఆలయాల కమిటీల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవాలు

- **అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి**
- **నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారికి ప్రార్థన**



**దుండిగల్, ఆగస్టు 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ గాగిలాపూర్ తాండా-–2లో శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు నిర్వహకులు, గ్రామస్థులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ నిలువెత్తు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి ఉత్సవాలను ప్రజలందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అమ్మవారి దివ్య కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. తాండా నివాసులకు, గ్రామ ప్రజలకు బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బోనాల మహోత్సవంలో విభాగం (డివిజన్) అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోట్ల విజయ్ కుమార్, కె. భిక్షపతి నాయక్, ఎల్. శ్రీను నాయక్, డి. రాజు నాయక్, డి. నెహ్రూ నాయక్, కె. హనుమంతు నాయక్, ఎల్. ప్రేమ్ సింగ్ నాయక్, టి. శ్రీను నాయక్, కె. ప్రవీణ్ నాయక్, కె. కన్నా నాయక్, ఆర్. కుమార్ నాయక్, కె. స్వామి నాయక్, డి. గణేష్ నాయక్, జె. నరేందర్ నాయక్, కె. మదన్ నాయక్, డి. విజయ్ నాయక్లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తాండా పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**తిరుపతి, ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గోడ్డింద్ల ఆధ్వర్యంలో తిరుపతి తీర్థకట్ట వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మన తిరుపతి ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సహకారంతో శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ, తొలి ఏకాదశి వంటి పవిత్రమైన రోజు నుండి ప్రతి శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో శుభసూచకమని, భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని,.సామాజిక సేవలో పాత్రికేయులు కూడా ముందుండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలన్నదే ప్రెస్ క్లబ్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గొడ్డింద్ల, ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పొన్నా రవికుమార్, , అనిల్ రాయల్, ప్రెస్ క్లబ్ అడ్వైజర్ శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వారి తల్లి గొడ్డింద్ల రెడ్డమ్మ, తపసి వరలక్ష్మి రెడ్డి,టి ప్రియాంక రెడ్డి, వైష్ణవి రెడ్డి, మోహనాచారి, కుంచపు శంకర్ మరియు ఆలయ ధర్మకర్త వినోద్ రాయల్, పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు మరియు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## సీఆర్పీఎఫ్ క్యాంపస్ లో...అంబేద్కర్ దూరవిద్యా దరఖాస్తులకు గడువు పొడగింపు.

**-సీఆర్పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ బి. వీర్రాజు**



**జవహర్ నగర్, ఆగస్టు 1(వార్తా ప్రభ):** సీఆర్పీఎఫ్ క్యాంపస్ అంబేద్కర్ దూరవిద్యా కేంద్రంలోదరఖాస్తుల స్వీకరణకు గడువు పొడగిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూసద్వినియోగం చేసుకోవాలని సీఆర్పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ బి వీర్రాజు శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ మధ్యలో చదువును ఆపేసినవారికి సువర్ణావకాశమని, దూరవిద్య ద్వారా చదువును కొనసాగించవచ్చనితెలిపారు. బీఏ, బీకామ్ కోర్సులు ఏర్పాటు చేశామన్నారు. మరింత సమాచారంకోసం స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ హరిశంకర్ ను సంప్రదించాలన్నారు. 7 ఆగస్టు 2026లోగా దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## ప్రజల ఆరోగ్యమే తమ మొదటి ప్రాధాన్యత

**ఉచిత దంత, సాధారణ వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 1 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ గోపీనగర్ కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత,సాధారణ వైద్య పరీక్షల శిబిరాలను మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ సొంత నిధులతో నిర్మించిన అంబేద్కర్ భవనంలో కృతిక డెంటల్ కేర్, స్కంద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని,పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు మరింత విస్తరించాలని అన్నారు. జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంఘం అధ్యక్షుడు బజార్గట్ రమేష్ మాట్లాడుతూ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముందస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, దంత పరీక్షలతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కంద హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ మనోగ్న, డాక్టర్ రాజేశ్వరి దేవి, జనచైతన్య సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## "సుస్థిర జీవితం ఆరంభం కోసం తల్లిపాలు" నినాదంతో పి.ఈ.ఎస్ లో అవగాహన కార్యక్రమాలు



**కుప్పం, ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ తల్లిపాల వా రోత్స వాలను పి.ఈ.ఎస్ ఆసుపత్రిలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ఘనంగా నిర్వహి ంచనున్నట్లు మెడికల్ సూప ్రింటెండెంట్ డాక్టర్ ఎన్.కే. సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి చిన్న పిల్లల వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ హరీష్ చంద్రన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ చిత్రా నాగరాజ్ సంయుక్తంగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు, వైద్య నిపుణుల ఉపన్యాసాలు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిపాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని, శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే తల్లులకు కూడా తల్లిపాలు ఇవ్వడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నినాదం "సుస్థిర జీవితం ఆరంభం కోసం తల్లిపాలు -- భవిష్యత్తును బలోపేతం చేద్దాం" అని తెలిపారు. ఈ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తల సహకారంతో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల న్యూరాలజీ విభాగానికి చెందిన డాక్టర్ ధృవ సందీప్, డాక్టర్ సుదీప్తి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అభిరామి, అధ్యాపకులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొననున్నారు.